ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 23-07- 2026 | సంపుటి: 17, సంచిక: 110, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## విద్యార్థుల భవిష్యత్తు

# ప్రశ్నార్థకం

**దేశం కోసం రక్తం చిందించడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదు**

**బీజేపీ పాలిత రాష్ట్రా ల్లోనే పేపర్ల అమ్మకాలు**

ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గం

రాహుల్‌గాంధీ అరెస్ట్‌ను ఖండించిన సీఎం రేవంత్

సొంత నియోజకవర్గం లో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్ నగర్, జూలై 22 (ప్రజాకలం) :
దేశం కోసం రక్తం చిందించడం, పదవులను త్యాగం చేయడం గాంధీ కుటుంబానికి కొత్తేమీ కాదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడిని ఖండించారు. నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, బీజేపీ పాలిత రాష్ట్రా ల్లోనే పేపర్ల అమ్మకాలు సాగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో మంగళవా రం నాడు కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ తెలం గాణ వ్యాప్తంగా పార్టీ నేతలు నిరసన కార్యక్ర మాలు చేపట్టారు.



తరువాయి 2వ పేజీలో...



తెలంగాణ బియ్యం సేకరణ

## పరిమాణం పెంచుతున్నాం

**8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించబోతున్నాం**

వెల్లడించిన కేంద్రం ప్రభుత్వం

హర్షం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, జూలై 22 (ప్రజాకలం) :
తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26కు సంబంధించి రాష్ట్రం నుంచి సేకరించే బియ్యం లక్ష్యాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు అవకాశం లభించింది. ఈ పరిమాణం సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యానికి సమానమని కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఈసారి వరి దిగుబడులు అధికంగా వచ్చే అవకాశాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## 7 వేల మెగావాట్ల 'ఎల్ నినో' షాక్‌ను

# తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

**రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు**

హనుమకొండ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన 16,500 మెగావాట్ల పీక్ డిమాండ్

2 వేల మెగావాట్ల జల విద్యుత్ నిలిచినా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ ఆంబ్యులెన్స్', 1912 హెల్ప్‌లైన్‌కు కృత్రిమ మేధ

అప్పుల రీస్ట్రక్చరింగ్‌తో డిస్కంలను నంబర్-1గా తీర్చిదిద్దే ప్రణాళికలు

ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

హన్మకొండ, జూలై 22 (ప్రజాకలం) :
'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామన్నారు.



హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




**రాహుల్ గాంధీ అరెస్ట్, విద్యార్థులపై లాఠీచార్జికి నిరసన** 3

- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

# మా టైం వేస్ట్ చేయొద్దు..!

**సీజేపీ నిరసనల పిటిషన్‌పై సుప్రీంకోర్టు వ్యాఖ్య**



"మీ టైం.. మా టైం వేస్ట్ చేయొద్దు" అన్న సీజేఐ సూర్యకాంత్

పోలీసుల దాడి వీడియోలు చూసే సమయం మాకు లేదు అని వ్యాఖ్య

అత్యవసర విచారణకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం

అంతకు ముందు అత్యవసర విచారణ తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ఢిల్లీలో విద్యార్థుల నిరసనల సందర్భంగా పోలీసుల లాఠీఛార్జ్‌కు సంబంధించిన పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ వీడియోలు చూసేంత ఓపిక ,తీరిక లేవంటూ తక్షణం విచారణకు అవసరం లేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. సీజేఐ నిర్ణయంపై సోషల్ మీడియాలో తీవ్రంగా చర్చ జరగుతోంది. ఇదివరకే ఈ పిటిషన్‌పై విచారణకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించిందని తెలిసిందే. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, సుప్రీంకోర్టు మెన్షనింగ్ సమయంలో వీడియోలు చూసేందుకు టైమ్ లేదని, పిటిషనర్ తమ సమయాన్ని వృథా చేయవద్దని సీజేఐ చెప్పడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు.
సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై సౌరవ్ దాస్ పోస్ట్ వైరల్
సుప్రీంకోర్టు విచారణ తర్వాత సౌరవ్ దాస్ చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.ఆ పోస్ట్‌లో ఆయన ఏమన్నారంటే.. 'ఇంత పెద్ద పదవుల్లో ఉన్న ఇలాంటి వ్యక్తులు మన ప్రజాస్వామ్యానికి మచ్చగా మారారు. సుప్రీంకోర్టు విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదు. సీజేఐ సూర్యకాంత్ తీరు సరిలేదని అర్థం చేసుకోవాలి. భారత ప్రభుత్వం ఈ విషయంపై ఆయనకు నచ్చజెప్పాలి' అని పోస్ట్ చేశారు. విద్యార్థుల పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణసుప్రీంకోర్టు ఢిల్లీలో విద్యార్థుల

తరువాయి 2వ పేజీలో...

## అర్చకులు మరియు గిరిజన అర్చకుల ప్రతినిధులతో

# ముఖాముఖి విజయవంతం

**ధూప దీప నైవేద్యం భత్యం పెంపుతో పాటు సంక్షేమానికి పూర్తి భరోసా ఇచ్చిన కమిటీ**



హైదరాబాద్, జూలై 22 (ప్రజాకలం) :
తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (జీవో నెం. 679) ముఖాముఖి సమీక్షల పరంపరలో భాగంగా అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం) లో రాష్ట్రవ్యాప్తంగా మలిదశ ఉద్యమంలో ఆధ్యాత్మిక రంగాన్ని ఏకం చేసి పోరాడిన అర్చకులు మరియు గిరిజన అర్చకుల ప్రతినిధులతో ప్రత్యేక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్,శ్రీ మోతె శోభన్ రెడ్డి,శ్రీ ఎస్.రాములునాయక్, పాల్గొని అర్చక స్వాములు సమర్పించిన వినతి పత్రాలను నేరుగా స్వీకరించారు.
ఆధ్యాత్మిక చైతన్యంతో ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన అర్చకులు సమావేశం సందర్భంగా కమి టీ సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆలయ వేదికగా, మం త్రోచ్చారణలు మరియు ఆధ్యాత్మిక చైతన్యం ద్వారా సకల జనులలో స్వరాష్ట్ర కాంక్షను రగిలించడంలో అర్చకులు మరియు గిరిజన అర్చకులు నిర్వహించిన పాత్ర అభినందనీయమని కొనియాడారు.

తరువాయి 2వ పేజీలో...

## దేశంలో కోల్ బెడ్ మీథేన్ అన్వేషణకు పెద్దపీట

**- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నకు వివరాలు వెల్లడించిన కేంద్రం**



ఖమ్మం జులై 22(ప్రజా కలం న్యూస్ )
మన దేశంలోని బొగ్గు గనుల గర్భంలో లభించే 'కోల్ బెడ్ మీథేన్' (సీబీఎం) అన్వేషణ, ఉత్పత్తికి అపారమైన అవకాశాలు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 92 ట్రిలియన్ క్యూబిక్ ఫీట్ల (టీసీఫ్ ) మేర సీబీఎం వనరులు ఉన్నట్లు వెల్లడించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. పశ్చిమ బెంగాల్, అసోం, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడుతో పాటు తెలంగాణలో ఈ వనరులు విస్తరించి ఉన్నాయని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14 సీబీఎం బ్లాకులు క్రియాశీలకంగా ఉన్నాయని తెలిపారు.సీబీఎం అభివృద్ధి కోసం 1997 విధాన సంస్కరణలు, ఆరు విడతలుగా 40 బ్లాకుల కేటాయింపు వంటి బిడ్డింగ్లతో ప్రధాన సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు ఈ కృషితో దేశవ్యాప్తంగా 1,232 బావులు తవ్వగా, ప్రస్తుతం రోజువారీగా సుమారు 2.28 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల ఉత్పత్తి సాధిస్తున్నట్లు కేంద్రం వివరించింది.



## విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ చెలగాటం

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణారావు**

**నీట్ పరీక్షల లీకేజీ-రాహుల్-ప్రియాంక అరెస్ట్ పై భగ్గుమన్న నిరసనలు**

**ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

పెద్దపల్లి,జూలై 22(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
ద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని మూడు నెలల కిందట నీట్ పరీక్ష లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని

తరువాయి 2వ పేజీలో...

## ప్రత్యామ్నాయ పంటల సాగువైపు

# రైతులు మళ్లాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వచ్చే జూన్ వరకు త్రాగునీటికి సరిపడా నీటి వినియోగంపై కార్యాచరణ సిద్ధం
- రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను తిరిగి ఖమ్మం వైపు మళ్లించే వినూత్న ప్రయోగం కొనసాగుతోంది
- వరి, మిర్చికి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి
- రూ.175 లక్షల యూఐడీఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- వి.వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాలను పరిశీలించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం, జూలై 22( ప్రజా కలం న్యూస్ )
త్రాగునీటిని కాపాడుకుంటూ, రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కలిసి వి. వెంకటాయ పాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ, గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని



తరువాయి 2వ పేజీలో...

# విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

మొదటి పేజీ తరువాయి...

తన సొంత నియోజకవర్గం లో నిరసన కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో ఏ ఎగ్జామ్ నిర్వహించినా పేపర్ లీకులు అవుతున్నాయని, దాంతో కోట్లాది విద్యార్థుల జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు.జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు పోరాడుతుంటే, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై పాశవిక దాడులు చేశారని మండిపడ్డారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచి, పార్లమెంటులో ధర్నా చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై దాడులు చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. పేపర్ లీకేజీలపై జంతర్ మంతర్ వద్ద ప్రశ్నించిన విద్యార్థుల తలలు పగలగొట్టారని, బాధ్యుడైన ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీపై పోలీసులతో దాడి చేయించారని మండిపడ్డారు. యువత కోసం మోదీని గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. 2019 ఇంటర్ ఫలితాల గోల్‌మాల్‌కు కేటీఆర్ బినామీ సంస్థ 'గ్లోబరీనా'నే కారణమని, అది విద్యార్థుల ప్రాణాలను బలిగొందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆ రోజే దానిపై చర్యలు తీసుకుంటే నీట్, సీబీఎస్ఈ పేపర్ లీకేజీలు జరిగేవి కావన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలతో మాట్లాడి కేటీఆర్ ఆ సంస్థకు కాంట్రాక్టులు ఇప్పించారని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేస్తుంటే రక్తం కూడా వచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. యువత పక్షాన, విద్యార్థులకు అండగా నిలిచేందుకు శాంతియుతంగా నిరసన తెలిపినా కేంద్రం అడ్డుకుంటుందని విమర్శించారు. పేపర్ లీక్ బాధ్యులపై చర్యలు తీసుకోని కేంద్ర ప్రభుత్వం, బాధితులైన విద్యార్థులపై మాత్రం లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. కేంద్రం చేసిన తప్పిదాలను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని, ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాడుతోందని దేశం మొత్తం గమనిస్తుందన్నారు. కానీ మోదీ ప్రభుత్వం మాత్రం యువత జీవితాలను గాలికొదిలేసి, కోట్ల రూపాయలు క్యాష్ చేసుకుందని మండిపడ్డారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి, నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**నన్ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చేతులు కలిపాయి: రేవంత్ రెడ్డి**

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ, కేంద్రంలోని బీజేపీ తప్పిదాలను నిలదీస్తున్నందుకే ఆ రెండు పార్టీలు కలిసి తనపై కుట్రలు పన్నుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆ పార్టీలు సిద్ధాంతపరంగా వేరైనా, కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే వారి ప్రధాన లక్ష్యమని.. తన ఓటమి కోసం కలిసి పనిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణపై కొడంగల్‌లో బుధవారం ఉదయం బిఎల్‌ఏలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని, కొడంగల్‌లో నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓట్లను జాబితా నుంచి తొలగించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ యత్నిస్తున్నాయని ఆరోపించారు. ఓటు లేని వ్యక్తి చనిపోయిన శవంతో సమానమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటు విలువ గుర్తించి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలో 78 శాతం ఓటర్ల నమోదు పూర్తయిందని, మిగిలిన 22 శాతం మంది నమోదును బిఎల్‌ఏలు సమగ్ర ఇంటింటి సర్వే ద్వారా త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసి, తనపై కుట్రలు చేసేవారికి తగిన బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మా టైం వేస్ట్ చేయొద్దు..!

మొదటి పేజీ తరువాయి...

నిరసనల సందర్భంగా జరిగిన పోలీసు చర్యను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణకు సంబంధించిన పిటిషన్ ను బుధవారం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్మాల్యా బాగ్చి, వి. మోహనతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ముందు కు పిటిషన్ వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది గురువారం కేసును త్వరగా విచారించాలని అభ్యర్థించారు. నిరసనల సమయంలో జరిగిన పోలీసు బలప్రయోగం అంశాన్ని లేవనెత్తారు.

వీడియో చూసేందుకు ఆసక్తి లేదన్న సీజేఐ

విచారణ సందర్భంగా, నిరసనల సమయంలో పోలీసులు బలప్రయోగం చేశారనడానికి సంబంధించిన వీడియోలను కోర్టుకు చూపించడానికి లాయర్ ప్రయత్నించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మాట్లాడుతూ, "మాకు వీడియోలు చూసేందుకు ఆసక్తి లేదు. అందుకు సమయం లేదు. విద్యార్థులపై హింస జరిగిందని, వీడియోలు దానికి సాక్ష్యాలని న్యాయవాది మళ్లీ అభ్యర్థించినప్పటికీ, కోర్టు తన వైఖరిని మార్చుకోలేదు. జూలై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజున నిర్వహించిన 'చలో పార్లమెంట్' మార్చ్‌కు సంబంధించిన పిటిషన్ ఇది. వేలాది మంది విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ బ్యానర్ కింద ఢిల్లీలో గుమిగూడారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షలో జరిగిన అవకతవకల వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో సంస్కరణలు చేపట్టాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

### అర్చకులు మరియు గిరిజన అర్చకుల ప్రతినిధులతో

# ముఖాముఖి విజయవంతం

మొదటి పేజీ తరువాయి...

అర్చకులు & గిరిజన అర్చకులు లేవనెత్తిన ప్రధాన డిమాండ్లు:

నేటి ముఖాముఖి సంప్రదింపుల్లో పాల్గొన్న అర్చక సమాఖ్య నాయకులు తమ సంక్షేమానికి సంబంధించి క్రింది ప్రధాన అంశాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు:

ధూప దీప నైవేద్యం భత్యం పెంపు: రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు ధూప దీప నైవేద్యం కింద ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని తక్షణమే పెంచాలని విజ్ఞప్తి చేశారు.

వేద విద్య & పిల్లల ఉచిత విద్య: అర్చకుల మరియు గిరిజన అర్చకుల పిల్లలకు వేద విద్యతో పాటు నాణ్యమైన సాధారణ విద్యను పూర్తిగా ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

250 గజాల నివాస స్థలం: నిరుపేద గిరిజన అర్చకులకు, అర్చక కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చేలా 250 గజాల నివాస భూమిని కేటాయించి ఉచిత రిజిస్ట్రేషన్ చేయాలని విన్నవించారు.

ఆరోగ్య భద్రత (హెల్త్ కార్డ్స్): అర్చక కుటుంబాల అత్యవసర వైద్య అవసరాల నిమిత్తం అపరిమిత ఉచిత వైద్యం అందేలా ప్రత్యేక డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేయాలని ప్రతిపాదించారు.

కమిటీ స్పందన & భరోసా:

కమిటీ సభ్యులు స్పందిస్తూ.. "ధూప దీప నైవేద్యం భత్యం పెంపుదల, ఉచిత వేద విద్య, నివాస స్థలాలు మరియు హెల్త్ కార్డులపై అర్చక స్వాములు కోరిన ప్రతీ డిమాండ్ అత్యంత న్యాయమైనది. సమాచార పౌర సంబంధాల శాఖ డిజిటల్ రికార్డింగ్ సాక్షిగా ప్రతీ విజ్ఞప్తిని నమోదు చేశాం. ఈ అంశాలన్నింటినీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి సరైన న్యాయం జరిగేలా కమిటీ కృషి చేస్తుంది" అని హామీ ఇచ్చారు.

### 7 వేల మెగావాట్ల 'ఎల్ నినో' షాక్‌ను

# తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. NPDCL పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. రాష్ట్రంలో 'పవర్ కట్' అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. 'ప్రజా బాట', 'పొలం బాట' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు. గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను 'రీస్ట్రక్చరింగ్' చేయడం ద్వారా సంస్థల రుణభారం తగ్గించి, రుణజూ డిస్కంలను దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 అంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని అంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని... మెసేజ్ ఆధారంగా అంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించినట్లు పేర్కొన్నారు. మరోవైపు 'గృహజ్యోతి' పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కం కంపెనీలకు చెల్లిస్తోందని తెలిపారు.

దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే లిరూ. 14,000 కోట్ల సబ్సిడీ నిధులనులి కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.

# తెలంగాణ బియ్యం సేకరణ పరిమాణం పెంచుతున్నాం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి పెరిగే అవకాశాల నేపథ్యంలో జూలై 8న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి బియ్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని కోరినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఆ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు ఆమోదం తెలిపిందన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ప్రారంభానికి ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంయుక్తంగా తెలంగాణ నుంచి 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం, అంటే సుమారు 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించాలని నిర్ణయించినట్లు కిషన్ రెడ్డి గుర్తు చేశారు. అయితే రాష్ట్రంలో ఆశించిన దానికంటే ఎక్కువ దిగుబడులు వచ్చే అవకాశాలు కనిపించడంతో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు సేకరణ లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. అందుకు అనుగుణంగా కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవడం రైతులకు మేలు చేసే పరిణామమని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల అవసరాలను గుర్తించి అదనపు బియ్యం సేకరణకు ఆమోదం తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి కిషన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, పండించిన ధాన్యానికి మెరుగైన మార్కెట్ లభించడంతో పాటు కొనుగోళ్లపై ఉన్న అనిశ్చితి కూడా తొలగే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డి కీలక సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం కల్పించిన అదనపు అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతుల నుంచి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని కోరారు. కేంద్రానికి ఇచ్చిన హామీ మేరకు సేకరించిన బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు నిర్ణీత గడువులోగా అప్పగించాలని సూచించారు. గత మార్కెటింగ్ సీజన్లలో రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన పరిమాణంలో బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సకాలంలో అందించలేక పలుమార్లు అదనపు గడువు కోరాల్సి వచ్చిందని విమర్శించారు. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా సమర్థవంతమైన కార్యాచరణతో కొనుగోళ్లు నిర్వహించాలని, గత బకాయిలతో పాటు తాజాగా పెంచిన కోటాకు సంబంధించిన బియ్యాన్ని కూడా ఎఫ్‌సీఐకి నిర్దేశిత గడువులోగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ రైతులకు ఊరటనివ్వడంతో పాటు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన చర్చగా మార్చింది.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అరెస్ట్

హైదరాబాద్, జూలై 22 (ప్రజాకలం) :

రాజకీయ ప్రతీకార చర్యలో భాగంగా, గాంధీ భవన్ వద్ద నిరసన తెలిపేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, పార్టీ నాయకులు తమ నాంపల్లి కార్యాలయం నుంచి బయలుదేరారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఎన్. రామచందర్ రావు అరెస్టు చేసి గోషా మహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మోదీ ఇంటి వద్ద రాహుల్ గాంధీ ధర్నాను వ్యతిరేకిస్తూ బీజేపీ నిరసన చేపట్టింది. గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ ఫ్లెక్సీలను బీజేపీ కార్యకర్తలు చింపేశారు. అటు లోక్ భవన్ వద్ద ఆందోళనకు దిగిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాని నివాసం వద్ద అరాచక మూకల్లా ప్రవర్తించిన కాంగ్రెస్ పార్టీ.. ఇక్కడ తెలంగాణలో తమ తప్పును ఎండగడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చీ ఘఎష్ఘుఅవతీ ఘశీ ను ఇతర బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్యఅని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఒకవైపు ఢిల్లీలో ప్రజాస్వామ్యం ముసుగులో విధ్వంసాలు సృష్టిస్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఎవరూ భయపెట్టలేరన్న రామచందర్ రావు కాంగ్రెస్ అప్రజాస్వామిక, అరాచక విధానాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదని తేల్చిచెప్పారు.

**కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు!**

"నిన్న లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రదర్శించిన రాజకీయ నాటకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. గత కొన్ని వారాలుగా కనిపించకుండా ఉన్న రాహుల్ గాంధీ, అకస్మాత్తుగా కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాస గేట్ల ముందు ధర్నాకు దిగారు. నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ సభను ఎందుకు నడవనివ్వడం లేదు? పార్లమెంటరీ చర్చలో పాల్గొనడం బదులుగా, దేశంలో గందరగోళం, అరాచకం సృష్టించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ వీధి నిరసనలు, ఉద్దేశపూర్వక అడ్డంకుల మార్గాన్ని ఎంచుకుంది. కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు!" అని బీజేపీ చీఫ్ ఎక్స్ లో పోస్టు చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ చెలగాటం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న తీరును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి.ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం ముట్టడికి యత్నించిన కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ఎంపీ ప్రియాంకా గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో బుధవారం కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక నాయకులు,యువజన సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ తమ నిరసనను గట్టిగా చాటారు.ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ ఆందోళన సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్ తదితర పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుని పక్కకు తొలగించారు.ఆందోళనకారులను నిలువరించి ధర్నాను విరమింపజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మీడియాతో మాట్లాడుతూ దేశంలో గడచిన 12 ఏళ్ల పాలనలో ఏకంగా 12 సార్లు ప్రశ్నపత్రాలు లీకయ్యాయని, నిరుద్యోగ యువత,లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టేస్తోందని ధ్వజమెత్తారు. మొన్నటికి మొన్న నీట్ పరీక్ష లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని, మానసిక వేదనతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం అత్యంత బాధాకరమన్నారు.ప్రాణాలు కోల్పోయిన ప్రతి విద్యార్థి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం,పదేళ్లలో కోట్లాది మంది యువతను మోసగించిందని విమర్శించారు.దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,ఎంపీ ప్రియాంకా గాంధీలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తూ వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం,అక్రమ అరెస్టులకు పాల్పడడం మోడీ ప్రభుత్వ అహంకార ధోరణికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి,విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనియెడల రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు నూగిల్ల మల్లయ్య,బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు,కూర మల్లా రెడ్డి,రామిడి తిరుపతి రెడ్డి,కొమ్ము పోచాలు,సింగిల్ విండో చైర్మన్లు సామ రాజేశ్వర్ రెడ్డి,చిలుక సతీష్,ముత్యాల నరేష్,కళ్లేపల్లి జానీ,మండల పార్టీ అధ్యక్షులు గాజవేన సదయ్య,భూషణవేణ సురేష్ గౌడ్,బూతగడ్డ సంపత్,వేగోలం అబ్బయ్య గౌడ్,మాజీ ఎంపీపీ రాజేందర్,సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్,ఆరే సంతోష్,దాన్నాయక దామోదర్ రావు,ఆడేపు వెంకటేష్,ఆర్కుటి సంతోష్,ప్రదీప్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, యువజన సంఘాల కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

### ప్రత్యామ్నాయ పంటల సాగువైపు

# రైతులు మళ్లాలి

మొదటి పేజీ తరువాయి...

జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటిఅవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.

1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమై ఉండే అవకాశముందని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని, త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని, దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు.

ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోందన్నారు. మంచుకొండతో పాటు ఇతర ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా చెరువులు నింపి, మంచుకొండ ఓవర్‌ఫ్లోను మున్నేరులోకి మళ్లించడం ద్వారా ఖమ్మం నగర త్రాగునీటి అవసరాలను తీర్చేప్రయత్నం చేస్తున్నామని వివరించారు. అవసరమైతే డీప్‌కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే అత్యవసర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

సుమారు రూ.90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సూచనలు అందించి విజయవంతంగా పూర్తి చేసిన ఇంజినీర్లను ప్రత్యేకంగా అభినందించారు.పశ్చిమాసియా యుద్ధాల ప్రభావంతో బొగ్గు, గ్యాస్ కొరత ఏర్పడి విద్యుత్ సరఫరా, యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని చెప్పారు. రాజకీయ ప్రేరేపణలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వీబీజీఆర్‌ఏఎం నిధులను వినియోగించి ఎన్‌ఎస్‌పీ కాలువల్లో పెరిగిన పొదలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని, విద్యుత్ స్తంభాల సమీపంలో మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని, రాబోయే నెలల్లో వర్షాలు కురవకపోతే త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశముందని అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగిస్తూ వచ్చే జూన్-2027 వరకు త్రాగునీటి అవసరాలు తీరేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని, ప్రస్తుతం రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించి పాలేరు రిజర్వాయర్ ను నింపే అవకాశాలను ఇంజినీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ ప్రయోగం ద్వారా త్రాగునీటి సమస్యను అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. అయితే వర్షాలు లేకుంటే వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. నీరు కనిపిస్తున్నదని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి ఖమ్మం నగరంలోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సిఇ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, డిపిఓ రాంబాబు, వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకం రాహుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

- రూ.25 వేల ఆర్థిక సాయం అందజేత..
- రాహుల్ సోదరి విద్యాభ్యాసానికి పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 22 (ప్రజా కలం):

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన బీటెక్ విద్యార్థి అంకం రాహుల్ కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాహుల్ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే, వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబానికి తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 25,000 ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అలాగే రాహుల్ సోదరి విద్యాభ్యాసానికి సంబంధించిన పూర్తి బాధ్యతను తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తానని తెలిపారు. రాహుల్ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్, విద్యార్థులపై లాఠీచార్జికి నిరసన

## - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 22 (ప్రజాకలం) విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య సూచన మేరకు, టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, రాహుల్ గాంధీ అరెస్టుకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండి జాఫర్, మల్లాపూర్ మండల ఫిషర్‌మెన్ అధ్యక్షుడు రొద్ద రాజు, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్, బైండ్ల శ్రీకాంత్, గూడసొల్లు ముత్యం రెడ్డి, పొన్నం భూమనందం, కళ్లెం శ్రీను, ఎట్టెం మల్లేష్,





పిట్టల వెంకటేష్, ఎండి షాజెబ్, సమీర్ సర్కార్, కోరే రాజ్‌కుమార్, జునైద్, హర్షవర్ధన్, షాహిల్, ఇమ్రాన్, అబ్రార్, ఉజైర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలైన యువకులు

### వేములకుర్తికి చెందిన ఇద్దరు యువకుల సేవాభావం

ఇబ్రహీంపట్నం జూలై 22 (ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన యువకులు పుప్పాల వెంకటేష్, పొన్నం గణేష్ మానవత్వాన్ని చాటుతూ రక్తదానం చేశారు. సంగెం గ్రామానికి చెందిన రజిత అనే మహిళకు అత్యవసర శస్త్రచికిత్స కోసం రెండు యూనిట్ల రక్తం అవసరమవడంతో సమాచారం అందుకున్న యువకులు వెంటనే స్పందించి జగిత్యాల జిల్లా కేంద్రంలోని రక్తనిధి కేంద్రంలో



రక్తదానం చేశారు. ఇద్దరు యువకులు ఒక్కో యూనిట్ రక్తం అందించి రోగికి అండగా నిలిచారు. వారి సహకారంతో సకాలంలో రక్తం అందడంతో రోగి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.

## రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత

జగిత్యాల ప్రతినిధి జులై 22 (ప్రజాకలం)

జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం గొల్లపెల్లి మండలం



భీంరాజుపల్లి, ఎండపెల్లి మండలం సూరారం గ్రామాల్లో నిర్వహించిన భూముల రీ-సర్వే అవగాహన సదస్సు (గ్రామసభ)లో ఆమె పాల్గొని మాట్లాడారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు వెల్లడిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ-సర్వే నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదట గ్రామ సరిహద్దులను లైసెన్స్‌డ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు కలిసి గుర్తిస్తారని, అనంతరం ప్రతి రైతు భూమిని విడివిడిగా రీ-సర్వే చేస్తారని వివరించారు. జగిత్యాల జిల్లాలో తొలి విడతగా 70 గ్రామాల్లో రీ-సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి



### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి జూలై 22 (ప్రజాకలం)

జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గుల్లపేట గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను, అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణంలో నిర్దేశిత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అన్ని సౌకర్యాలతో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖాన నూతన భవనం, వీవో భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖాన భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీవో భవనాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న ప్రతి ప్రభుత్వ భవనం దీర్ఘకాలం ఉపయోగపడేలా నిర్మించాలని, పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి గ్రామ అభివృద్ధి కోసం మంత్రిని కలిసిన నాయకులు

### – గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో



ఎండపల్లి, జూలై 22 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామ సర్పంచ్ సంగరమేష్ యాదవ్ ఆధ్వర్యం లో బుధవారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను ధర్మపురి క్యాంపు కార్యా లయం లో రాజారాంపల్లి గ్రామ అభివృద్ధి కొరకు మంత్రిని కలవడం జరిగిందని. అందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించా రని గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మేరుగు జంపన్న (జానీ), మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి మల్లేశం, ఏలేటి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

## సూరారం గ్రామం లో భూ సర్వే-రీసర్వే అవగాహన సదస్సు

**రైతులకు అవగాహన కల్పించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ కొడిపెల్లి కొమరమ్మ-శ్రీనివాస్**

**ఎండపల్లి మండల తహసీల్దార్ ఎడ్ల అనిల్**



ఎండపల్లి, జూలై 22 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం సూరారం గ్రామం నందు నిర్వహించిన భూ సర్వే- రిసర్వే అవగాహన సదస్సు లో భాగంగా జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పాల్గొని రైతులకు అవగాహనా కల్పించారు ఈ కారిక్రమం లో ఎండపల్లి మండల తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, సూరారం గ్రామ సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ-శ్రీనివాస్, మండల ఆర్ఐ టి అన్వేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలి - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి జూలై 22 (ప్రజాకలం) భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇంటింటా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలు నింపిన ఫారాలను ఆగస్టు 3లోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని ఆయన సూచించారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఓలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని, ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, ఇతర ప్రాంతాలకు మారారని లేదా వేరే ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ఓల ద్వారా



సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా స్పందించకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సునీత హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలి - ఎమ్మార్పీఎస్ డిమాండ్

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 22(ప్రజా కలం) దళిత మహిళ కర్రే సునీత హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కన్నూరి బాబు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు శనిగరపు మల్లేష్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 11న శాంతినగర్‌కు చెందిన దళిత మహిళ సునీతను దారుణంగా హత్య చేసిన ఘటన జరిగి దాదాపు రెండు వారాలు గడిచినా నిందితులను అరెస్టు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఇది కేవలం ఒక మహిళ హత్య మాత్రమే కాదని, దళిత సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నత పోలీసు అధికారులు ఈ ఘటనపై తగిన స్థాయిలో స్పందించకపోవడం విచారకరమని విమర్శించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భూసమస్యలకు శాశ్వత పరిష్కారమే 'భూభారతి'

### అదనపు కలెక్టర్ బీ.ఎస్. లత

గొల్లపల్లి జూలై 22, ప్రజాకలం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' రీ-సర్వే పనులను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తిచేసి రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్. లత పేర్కొన్నారు. భీంరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం భూభారతి రీ-సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జియో ట్యాగింగ్ పద్ధతి ద్వారా ప్రభుత్వ, పట్టా భూములను స్పష్టంగా వేర్వేరుగా గుర్తిస్తున్నట్లు తెలిపారు. భూముల సరిహద్దు వివాదాలకు తావులేకుండా, లోటుపాట్లను సరిదిద్దేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని, సర్వేలో రైతులు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద భూముల వివరాలను నేరుగా గ్రామసభల్లో చర్చించి, పారదర్శకంగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

సర్వే పూర్తయిన ప్రతీ భూమికి ప్రత్యేక మ్యాప్ తయారు చేస్తారని రైతులకు'భూధార్' (డిజిటల్ భూ గుర్తింపు సంఖ్య) కేటాయించి, కొత్త పాస్ పుస్తకాలను జారీ చేస్తామని పెండింగ్ సర్వే దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్లను మండలలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్, మహమ్మద్ అబ్దుల్ మజీద్, ఆర్.ఐ ఎడ్ల జీవన్ గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి, ఉప సర్పంచ్ బొమ్మెన రాజమ్మ ,పంచాయతీ కార్యదర్శి శైలజ వార్డు సభ్యులు రెవెల్ల సాగర్, తిరుపతి, కుమార్, ప్రవీణ, దీవెన, రాజేశ్వరి, గంగవ్వ,రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడికి మంత్రి హోదా

### – విజయ రమణారావును సత్కరించిన వినోద్ రెడ్డి

పెద్దపల్లి,జూలై 23:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి హోదా కల్పించడం హర్షణీయమని విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆయన స్వగ్రామమైన శివపల్లిలో ప్రభుత్వ విప్ విజయ రమణారావును అల్లం వినోద్ రెడ్డి



మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,ప్రాంతీయ అభివృద్ధి కోసం విజయరమణా రావు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబెడుతూ,రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ప్రజల పక్షాన నిలిచే నిజమైన ప్రజా సేవకుడికి సముచిత స్థానం దక్కడం ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ హోదాలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న విజయరమణా రావుకు,భవిష్యత్తులో మరింత ఉన్నతమైన కీలక మంత్రిత్వ శాఖను చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు మంత్రి పదవి లభిస్తే పెద్దపల్లి ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా కలం
గురువారం, జూలై 23, 2026

## ప్రైవేట్ వర్సిటీలపై తలంటిన సుప్రీం

పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రైవేట్ యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు.. వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు/ వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏమిటి..? ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశించింది. ప్రైవేట్ యూనివర్సిటీలు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్–సి)లను నియమించింది. అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవకాశం కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ యూనివర్సిటీని సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశించిన 9 అంశాలపై ఈ కమిటీ తనిఖీలు చేపడుతోంది.ప్రైవేట్ యూనివర్సిటీలకు సంబంధించి 9 అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు వివరణ కోరిన అంశాలు? అసలు యూనివర్సిటీ ఎందుకు ఏర్పాటు చేశారు. దాని ఏర్పాటుకు కారణాలు, ఉద్దేశాలు ఏమిటి? యూనివర్సిటీ ఏర్పాటుకు ముందు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారా? స్థాపనకు ముందు ఏమైనా విధానపరమైన పరిశీలన (పాలసీ కన్సిడరేషన్) చేశారా? లేదా? యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా భూ కేటాయింపు చేసిందా? యూనివర్సిటీకి కల్పించిన ఇతర ప్రయోజనాలు.. అందుకు విధించిన నిబంధనలు, షరతులు ఏమిటి? యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న సొసైటీ, సంస్థ, వ్యక్తి ధ్యేయం ఏమిటి?. యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలో ఉన్న సభ్యులు ఎవరు? ఆ సభ్యులను ఎలా ఎంపిక చేశారు. యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న వ్యక్తి, మేనేజ్‌మెంట్ కమిటీలో సభ్యుల సమగ్ర వివరాలు. విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి ఏ విధానం అవలంభిస్తున్నారు. ఎంట్రన్స్‌కు సంబంధించిన ప్రమాణాలు, నిబంధనలు, ఆ నిబంధనలు చట్టానికి అనుగుణంగా ఉన్నాయా? లేదా?.. ఎంట్రన్స్‌కు సంబంధించిన విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించిందా? ధ్రువీకరించిందా?బోధనా సిబ్బందిని (అకడమిక్ స్టాఫ్) యూనివర్సిటీ ఎలా నియమించింది. వారి ఎంపికను ఏ కమిటీ చేపట్టింది. సిబ్బంది నియామకం యూజీసీ నిబంధనలకు లోబడే చేపట్టారా? ఆ నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించిందా..?రాష్ట్రంలో ఇతర విద్యా సంస్థలు, యూనివర్సిటీలకు విధించిన నిబంధనలు, షరతులను ఈ యూనివర్సిటీలు కచ్చితంగా పాటిస్తున్నాయని నిర్ధరించడానికి ప్రభుత్వం తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసిందా? చేస్తే ఆ బృందం తనిఖీలు (ఇన్‌స్పెక్షన్లు) నిర్వహిస్తుందా? తరచూ తనిఖీలు చేస్తున్నాందా? నిబంధనల అమలును తనిఖీ బృందం పర్యవేక్షిస్తుందా? ఏవైనా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారా? నిబంధనలు ఉల్లంఘిస్తే ఏమైనా చర్యలు తీసుకున్నారా? ప్రభుత్వం తరపు నుంచి ఏవైనా మినహాయింపులు ఇచ్చారా?'లాభాపేక్ష లేని, నష్టం లేని' (నో ప్రాఫిట్, నో లాస్) ప్రాతిపదికన పని చేస్తున్నామని ప్రకటించుకున్న యూనివర్సిటీలు నిజంగా అలానే పని చేస్తున్నాయా? ప్రభుత్వం దానిని ఏ అధికారంతో అనుమతించింది. యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులకు చెల్లించే వేతనాలు, ఇతర ఖర్చులు, సంపాదించిన ఆస్తులతో సహా ఇతర అంశాలకు యూనివర్సిటీల నిధులు మళ్లించలేదని ఎలా నిర్ధారించారు? ఆయా యూనివర్సిటీల ఖాతాలను ఖాతాలను ఆడిట్ చేశారా? నిధుల మళ్లింపుపై ఏవైనా పరిశీలన చేశారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వ్యక్తి, ఆయన కుటుంబ సభ్యులకు చేసిన చెల్లింపులను నిశితంగా పరిశీలించారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులు సంపాదించిన ఆస్తులను పరిశీలించారా? ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారా? గుర్తిస్తే తీసుకున్న చర్యలు ఏమిటి?విద్యార్థులతో పాటు బోధనా సిబ్బంది ఫిర్యాదుల పరిష్కారానికి ఏదైనా వ్యవస్థ సదరు యూనివర్సిటీలో ఉందా? ఉంటే అవి పని చేస్తున్నాయా? ఫిర్యాదుల పరిష్కార కమిటీల కూర్పు ఎలా ఉంది. అప్పీలేట్ చేసుకునే అవకాశం ఉందా? ఇప్పటి వకు ఏవైనా ఫిర్యాదులు అందాయా? అందితే వాటిని పరిష్కరించారా.? యూనివర్సిటీలు చట్టప్రకారం నిర్దేశించిన కనీస వేతనాలను అకడమిక్ స్టాఫ్‌కు చెల్లిస్తున్నాయా? యూజీసీ నిబంధనల అమలును ధ్రువీకరించారా? సిబ్బంది వేతనాల రికార్డులను పరిశీలించారా? ఈ క్రమంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన గుర్తించారా? అలా గుర్తిస్తే ఏమైనా చర్య తీసుకున్నారా?సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనిఖీ బృందం రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఆయా అంశాలను తనిఖీ చేసి ఆ వివరాలతో సమగ్ర అఫిడవిట్ రూపొందిస్తోంది. ఆ అఫిడవిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. అఫిడవిట్ సమర్పణ అనంతరం సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టనుంది. అలాగే తనిఖీ బృందం ఈ 9 అంశాలతో పాటు సంబంధిత ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక రూపొందించనుంది.

## మెట్ పల్లిలో సెట్ బ్యాక్ లేకుండానే ఇంటి నిర్మాణాలు

– అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న మున్సిపల్ అధికారులు
– ఇష్టారాజ్యంగా బిల్డర్ల నిర్మాణాలు – నోటీసులతోనే సరిపెట్టుకుంటున్న మున్సిపల్ అధికారులు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జులై 22(ప్రజాకలం) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటి నిర్మాణాల విషయంలో నిబంధనలు విస్తృతంగా ఉల్లంఘించబడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సెట్‌బ్యాక్ లేకుండానే బిల్డర్లు ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండడం గమనార్హం.మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటి నిర్మాణ అనుమతులు ఒక విధంగా తీసుకొని, అమలు మాత్రం పూర్తిగా భిన్నంగా జరుగుతోంది. బిల్డర్లు తమ ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టి, వాటిని విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు పూర్తిస్థాయిలో స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**నోటీసులకే పరిమితమవుతున్న చర్యలు..**

మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తదుపరి చర్యలు తీసుకోవడంలో ఆలస్యం లేదా నిర్లక్ష్యం చేయడం కారణంగా..రెచ్చిపోతున్న బిల్డర్లు విచ్చలవిడిగా నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిస్థితి నెలకొంది.

**డ్రైనేజీలపై కబ్జాలు – భవిష్యత్తుకు ముప్పు**

సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు జరగడం వల్ల ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. కొంతమంది మురికి కాలువలను కబ్జా చేసి ఇళ్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇది భవిష్యత్తులో వరదలు, నీటి నిల్వ సమస్యలు, ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**పట్టణ ప్రజల్లో ఆందోళన..**

ఈ పరిస్థితులపై పట్టణ ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నియంత్రణలేని నిర్మాణాలు కొనసాగితే పట్టణ ప్రణాళిక పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమస్యపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని, సెట్‌బ్యాక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

## నీటి సంరక్షణ పనులు పెద్ద ఎత్తున చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




పెద్దపల్లి,జూలై 22:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలను పరిరక్షించడం అత్యంత ప్రాధాన్యమని,తెలంగాణ జలసిరి కార్యక్రమం,వీబీజీ రామ్ జీ పథకం ద్వారా నీటి సంరక్షణ నిర్మాణాలను గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో తెలంగాణ జలసిరి కార్యక్రమం,వీబీజీ రామ్ జీ పథకం అమలు పై ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల్లో చేపట్టాల్సిన నీటి సంరక్షణ పనులు,స్థలాల గుర్తింపు, పరిపాలనా అనుమతులు,పనుల ప్రారంభంపై అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీ రామ్ జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు సంబంధించిన నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో పంట కుంటలు,ఇంకుడు గుంతలు,ఊట కుంటలు,బోరు బావుల రీఛార్జ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఇందుకోసం అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించి,పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేసి,ఆగస్టు 1నుంచి నిర్మాణ పనులు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టే విధంగా నీటి సంరక్షణ చర్యలను మిషన్ మోడ్‌లో అమలు చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.భూగర్భ జలాలను పెంపొందించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నీటి సంరక్షణ నిర్మాణాల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,పనులు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు.గ్రామపంచాయతీలు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.ఆర్.డి.ఓ.కాళిందిని,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఎంపీడీవోలు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి సంపదను పెంపొందించుకోవాలి



**– పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్**

(వరంగల్/పర్వతగిరి) జూలై 22, ప్రజాకలం ప్రతినిధి. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ నీటి సంపదను పెంపొందించుకొనుటకు ప్రతి నీటి చుక్కను ఒడిసిపెట్టి భూగర్భ జలాలను పెంచుకోవచ్చని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని కొంకపాక గ్రామంలో గణపతి గ్రామైక్య సంఘం సమావేశానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు, పంట గుంటలను నిర్మించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో ఊరకుంట నిర్మించుకొనుటకు అనువైన ప్రదేశాన్ని గుర్తించి ప్రతిపాదనను పంపాలని స్థానిక సర్పంచ్ రాయబార రమాదేవి, పంచాయతీ కార్యదర్శి కళ్లెపు సదానందం తనకు సూచించారని ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశంను ఉద్దేశించి సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ, మహిళలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామైక్య సంఘం ద్వారా అందిస్తున్న వివిధ రకాల సేవలను వినియోగించుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రాయబారం రమాదేవి, సెర్ప్ డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, కార్యదర్శి సదానందం, వివో అధ్యక్ష, కార్యదర్శులు ఎండి ఫరీదా బేగం, బొమ్మెర జ్యోతి, సిఆర్పి పంతంగి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సోమారంలో ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో మెగా
## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

(వరంగల్/ పర్వతగిరి) జులై 22, ప్రజాకలం ప్రతినిధి. బుధవారం సోమారం గ్రామంలో మెడికవర్, శరత్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్షలు ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమం ప్రజ్వల్ ఎఫ్ పిసిఎల్ సంస్థ పర్వతగిరి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ప్రజ్వల్ సంస్థ మేనేజర్ గటిక మృదుల, గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి మమత, వార్డు సభ్యులు సర్దార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని బిసిఐ కాటన్ ప్రాజెక్టులో భాగంగా రైతులు యువకులు మహిళలు ఆరోగ్యంగా ఉండాలని శరత్ ఆస్పటల్, మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారు 124 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినందుకు గాను ప్రజ్వల సంస్థ వారిని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు కందికట్ల స్కైలాబ్ బాబు, సీనియర్ సామాజిక కార్యకర్త గడ్డం యాకయ్య, సుజాత, కోమల, మమత, గ్రామ పెద్దలు, రైతులు యువకులు మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ బస్సు చోరీ కేసులో నిందితుడి ..అరెస్ట్ - రిమాండ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 22 (ప్రజాకలం) పట్టణంలో ఆర్టీసీ బస్సును చోరీ చేసి నిర్లక్ష్యంగా నడుపుతూ పలువురు వాహనదారులను ఢీకొట్టడంతో పాటు పోలీసులను తప్పించుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిని కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. కోరుట్ల పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన కందుల సాంబయ్య అనే యువకుడు కోరుట్ల బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సు టి ఎస్ –08–జెడ్ –0103 ను చోరీ చేశాడన్నారు.అనంతరం బస్సును నిజామాబాద్ వైపు అతివేగంగా నడుపుతూ మార్గమధ్యంలో పలువురు ద్విచక్ర వాహనదారులను ఢీకొట్టాడని,సమాచారం అందుకున్న పోలీసులు బస్సును ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ నిందితుడు పట్టించుకోకుండా ముందుకు వెళ్లాడని వివరించారు. దీంతో పోలీసులు రోడ్డుపై అడ్డంకులు ఏర్పాటు చేయగా, వాటిని గమనించిన నిందితుడు బస్సును రోడ్డుపక్కన నిలిపివేశాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, విచారణ అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ కేసును కోరుట్ల ఎస్ ఐ చిరంజీవి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట..

**- ఎస్సై అనిల్ కుమార్**




మల్లాపూర్, జూలై 22 ( ప్రజా కలం ప్రతినిధి) నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని మల్లాపూర్ ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. బుధవారం రేగుంట గ్రామంలో వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలతో సమావేశమై గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. గ్రామంలో మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి–రాజేష్, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ వివాదాలకు చెక్..

మల్లాపూర్, జూలై 22 (ప్రజాకలం ప్రతినిధి): భూభారతి కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ రీ సర్వే ప్రాధాన్యత, గ్రామ హద్దుల నిర్ధారణ, భూ వివాదాల పరిష్కారంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ రామచందర్ మాట్లాడుతూ రీ సర్వేతో భూముల సరిహద్దులు స్పష్టమై భూ వివాదాలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలు రీ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కృష్ణప్రసాద్, ఆర్ఐ అశోక్, గ్రామ సర్పంచ్ మానస–కిరణ్, గ్రామ కార్యదర్శి దివ్య, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ మహాధర్నాను విజయవంతం చేయాలి..




మల్లాపూర్, జూలై 22 (ప్రజా కలం ప్రతినిధి) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం మల్లాపూర్ మండలంలోని రాఘవపేట పాఠశాలలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఆర్సీ అమలు, డీఏ బకాయిల విడుదల, జీఓ నెం.25 సవరణ, కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న మహాధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి,గణేష్,కీర్తన,మమత,జీవన్,భానుమతి,మంజుల, ప్రజ్ఞ,అన్నపూర్ణ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయినవోలులో బెల్ట్ షాపుల నిరోధక కమిటీ ఏర్పాటు

అయినవోలు, జూలై 22:–(ప్రజాకలం ప్రతినిధి) గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలన లక్ష్యంగా గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి బెల్ట్ షాపుల నిరోధక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. కమిటీ అధ్యక్షురాలిగా తాటికాయల పూల, ఉపాధ్యక్షురాలిగా బండ సమ్మక్క, కార్యదర్శిగా నాతి రజిత, సహాయ కార్యదర్శిగా బరిగెల భాగ్య, కోశాధికారిగా కొత్తూరు సోమలక్ష్మి ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా కొత్తూరు జయ, బరిగల శాంత, బరిగాల పద్మ, గద్దల కళ, ఎనగందుల రెజినాతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ ప్రజలు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యానికి బానిసలై కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినవోలును మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరిన ఆయన, గ్రామంలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బరిగల భాస్కర్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ఆన్లైన్ ప్రక్రియ పూర్తి



ఇబ్రహీంపట్నం జూలై 22 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామంలో ఎస్ఐఆర్ ఆన్లైన్ ప్రక్రియ 100% పూర్తి చేసుకున్న సందర్భంగా బి ఎల్ ఓ రజని ని గ్రామపంచాయతీ ఆవరణలో టి పిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,గ్రామ సర్పంచ్ చల్ల రక్షిత -పురుషోత్తం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బూస రాజేశ్వర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, వార్డు మెంబర్లు మధు,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపెల్లిలో నిర్మాణ దశలో ఉన్న ఆలయం కూల్చివేత...



వెల్గటూర్ జులై 21, ప్రజాకలం ప్రతినిధి: జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని స్థంభంపల్లి గ్రామ శివారులో గల కొండ పై అటవి శాఖ అనుమతులు లేకుండా అటవీ శాఖకు సంబంధించిన భూ మిలో గుడి నిర్మాణం చేపట్టుతు న్నారని నిర్మాణ దశలో ఉన్న గుడిని ఎఫ్ఆర్వో శ్రీనాథ్ జేసీపీతో బుధవారం కూల్చి వేశారు. కాగా స్థంభంపల్లి కీ సంబంధించిన కొందరు తమ ఆరాధ్య దైవాన్ని అక్కడ ప్రతిష్టాపించెందుకోసం పూనుకు న్నారు. వారి సౌజన్యంలో ఆలయ నిర్మాణం కొంతవరకు పూర్తి కూడా అయ్యింది . కాగా అక్కడి స్థానికుల ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ అధికారులు కూల్చి వేశారు.

### సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు

# రోడ్డు భద్రత చర్యలు పూర్తి చేయాలి

## ప్రమాదకర బ్లాక్‌స్పాట్లపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల ప్రతినిధి జులై 22 (ప్రజాకలం) సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లా లో రోడ్డు భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేసి, అవసరమైన అన్ని చర్యలను 60 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్‌పర్సన్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు మలుపుల వద్ద స్పష్టమైన సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ఆక్రమణలను తొలగించి నిఘా, పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, హైవే సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారులపై నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని, గుంతలను వెంటనే పూడ్చి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులపై హైమాస్ట్ లైట్లు, స్పీడ్ డిటెక్టర్లు, సీసీ కెమెరాలు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలని ఆదేశించారు.విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ప్రతి 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీసు శాఖ, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలను పరిశీలించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై అత్యవసర సహాయం కోసం అందుబాటులో ఉన్న 1033 టోల్‌ఫ్రీ నంబర్పై ప్రజలకు





విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడవడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజా గౌడ్, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, రవాణా, పోలీసు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేయడం

### అప్రజాస్వామికం టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 22 (ప్రజా కలం) విద్యార్థుల హక్కుల కోసం నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై దేశవ్యాప్తంగా పోరాడుతు న్న లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామి కమని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి వ్యతిరేకంగా న్యూఢిల్లీలో విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్ట్ చేయడంతో పాటు విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేస్తూ టీయర్ గ్యాస్ ప్రయోగించడం అమానుషమని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు.

### తానూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా

## తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

తానూర్, జులై 22(ప్రజా కలం): ?నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల బుధవారం తానూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించి, ఫిర్యాదుదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ముఖ్యమైన రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.




# కేంద్ర ప్రభుత్వం దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర పన్నింది

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం జూలై 22 (ప్రజా కలం ప్రతినిధి )

కేంద్ర ప్రభుత్వం దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రపన్ని శీ దని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వా డి కృష్ణారావు ఆరోపించారు నీట్ పేపర్ లీకేజీ విషయమై దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై విచక్షణ రహితంగా లాటి చార్జి చేయడందీనికి నిరసనగా ధర్నా చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని తీవ్రంగా కొట్టి గాయపరిచి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన ధర్నా నిర్వహించారు ఏఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావుమాట్లాడు చు దేశంలో నీటి పరీక్ష పేపర్ లిక్ అవ్వడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా తయారైందని విద్యా వ్యవస్థ పట్ల కేంద్ర ప్రభుత్వానికి సరైన దృక్పథం లేదని అన్నారు నీట్ పరీక్ష పేపర్ లేకేజి కి కారణమైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణం రాజీనామా చేయాలని విద్యార్థులు ధర్నా నిర్వహిస్తే అమానుషంగా విద్యార్థులపై లాఠీచార్జి చేశారని మహిళా విద్యార్థులపై పురుషులతో లాఠీచార్జి చేయించారని ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని కృష్ణారావు అన్నారు అనంతరం ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలు దహనం చేశారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి



అమిత్ షా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నా లఅంజిరెడ్డి రాజేందర్ గూడ శ్రీకాంత్ రెడ్డి మండలకాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొశీత్తం రాజం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడుఏలేటి మహిపాల్ రెడ్డి డబ్బా రాజేశ్వర్ దేవేందర్ ఆయా గ్రామాల సర్పంచులువెంకటి రామరాజు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు యువజన మహిళ కాంగ్రెస్ ఎన్నెస్ యు ఐ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హామీలు నెరవేర్చకుంటే ఉద్యమం ఉధృతం

## - సీఎంకు పోస్ట్ కార్డులు రాసి పంపిన టీఎస్ యూటీఎఫ్

పెద్దపల్లి,జూలై 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కేజీబీవీ,ఎస్ఎస్ఎ,యుఆర్ఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద బుధవారం వినూత్న రీతిలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు.ప్రభుత్వానికి తమ డిమాండ్లను విన్నిస్తూ ముఖ్యమంత్రికి పెద్ద ఎత్తున పోస్ట్ కార్డులు రాసి పంపించారు.ఈ కార్యక్రమానికి హాజరైన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ,యుఆర్ఎస్,సమగ్ర శిక్షా అభియాన్ లలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని,ఆరోగ్య భద్రత కోసం తక్షణమే హెల్త్ కార్డ్స్ జారీ చేయాలని కోరారు.మిగతా ఉపాధ్యాయులకు వర్తించే అన్ని రకాల సెలవులను వీరికి కూడా వర్తింపజేయాలని స్పష్టం చేశారు.ఉద్యోగుల సీనియారిటీని నిర్ధారించేందుకు యాన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని,గతంలో ఉపాధ్యాయులు చేపట్టిన సమ్మె కాలానికి సంబంధించిన 29 రోజుల వేతనాన్ని తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి



చేశారు.ముఖ్యంగా కేజీబీవీలలో రాత్రి సమయాల్లో సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,వెంటనే కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంలో, ముఖ్యమంత్రిలో తక్షణ స్పందన వస్తుందని ఆశిస్తున్నామని,లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా నాయకులు లక్ష్మణ్,సీసీఓ సంఘం అధ్యక్షులు రహీముద్దీన్,శ్రీనివాస్, శ్రీలత,సంధ్యారాణి,సంపత్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన స్వేరోస్



(వరంగల్/పర్వతగిరి) జూలై 22, ప్రజాకలం ప్రతినిధి. స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 34 మంది ఆర్ఫన్ సెమీ ఆర్ఫన్ విద్యార్థినిలకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కస్తూరిబా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె. నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు స్వేరోస్ నెట్వర్క్ మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ఒడిస్సా రాష్ట్రంలోని హైజర్ బెర్హంపూర్ యూనివర్సిటీలో బీఎస్ఎంఎస్ లో చదువుతున్న ధరావత్ సౌమ్య స్వేరో విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే భవిష్యత్తు లో చదివే కోర్సులపై అవగాహన ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, స్వేరో అధికార ప్రతినిధి గారె జయరాజ్ స్వేరో లు మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను పాఠశాల స్థాయి నుండి ఏర్పరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు పాఠశాల సీఆర్టి లు గూగులోత్ పద్మ, బత్తుల పద్మ, శోభారాణి, ఏ. రాణి, జీ.సునీత, వై వి. భారతి, దివ్య, కేజీబీవి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# హోరెత్తిన బీజేపీ నిరసన

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం -కాంగ్రెస్, బీజేపీల పరస్పర ఆందోళనలు



పెద్దపల్లి,జూలై 22:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుల వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పెద్దపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ,మండల శాఖల ఆధ్వర్యంలో నిరసన హోరెత్తింది.పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ ఆందోళనతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించడం,అదేవిధంగా పెద్దపల్లిలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేయడంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.దీనికి ప్రతిచర్యగా చేపట్టిన ఈ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ తీరుపై మండిపడ్డాయి.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వైపు అడుగులు వేస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశద్రోహ శక్తులతో కలిసి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసినందుకు ప్రతిచర్యగా ఈ నిరసన చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు,కౌన్సిలర్ పేంజర్ల రాకేష్,మండల అధ్యక్షులు,సర్పంచ్ వెలుపల రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,జిల్లా కార్యదర్శి శివంగరి సతీష్,మహంతా కృష్ణ,సమ్మయ్య,ఈర్ల శంకర్,ఒల్లే తిరుపతి,ఎల్లంపల్లి శ్రీనివాస్ రావు,మేకల శ్రీనివాస్,గుడ్ల సతీష్,ఉప్పు కిరణ్,మనోహర్, సతీష్,రాజు,పహీం,సురేందర్,అఖిల్, సందీప్,మంతెన కృష్ణ,మధుకర్,అనిల్,అంజి,శివ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా దామెర ప్రశాంత్ నియామకం

## - ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు నియామక పత్రం అందజేత

## - పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న ప్రశాంత్

జూలై 22 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్దన్నపేట) వర్ధన్నపేట కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు దామెర ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి. అయూబ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ దామెర ప్రశాంత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దామెర ప్రశాంత్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. అయూబ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, ఐనావోలు దేవస్థాన కమిటీ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్తన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



భానుప్రసాద్, జిల్లా నాయకుడు అబ్బిడి రాజిరెడ్డి, మండలంలోని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని దామెర ప్రశాంత్ పేర్కొన్నారు.

# మల్దకల్ లో రోడ్లపైనే పార్కింగ్.. ప్రయాణికుల అవస్థలు...!

ప్రజా కలం జూలై 22 (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల యూనియన్ బ్యాంకు వద్ద వాహనదారులు రోడ్డుపైనే ఇష్టారాజ్యాంగా వాహనాలను పార్కింగ్ చేసునడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. బ్యాంక్ కు వచ్చే వారితో పాటు ఇతర వాహనదారులు కూడా రహదారిపైనే బండ్లు నిలపడం వల్ల ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు తీసే వరకు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు తక్షణమే స్పందించి, బ్యాంక్ సమీపంలో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రేమ పేరుతో మోసం.. ముఖం చాటేస్తున్న యువజన నాయకుడు

**– పోలీసులను ఆశ్రయించిన యువతి..**
**– పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆరోపణ..**
**– న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదు**

(వరంగల్/పర్వతగిరి) జూలై 22, ప్రజాకలం ప్రతినిధి.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలానికి చెందిన ఓ యువతి, వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం



చేశారని ఆరోపిస్తూ పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు సమర్పించిన ఫిర్యాదు ప్రకారం, తమ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో సన్నిహితంగా ఉంటూ వివాహం చేసుకుంటానని నమ్మించి పలుమార్లు శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చాడని పేర్కొంది. ఆ నమ్మకంతో తమ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడిందని, అనంతరం యువకుడు మాట మార్చి వివాహానికి నిరాకరించడంతో పాటు స్థానిక నేతలు వారి పేర్లు చెబుతూ అవమానకరంగా మాట్లాడి, బెదిరింపులకు కూడా పాల్పడ్డాడని ఆరోపించింది. ఈ విషయమై గ్రామ పెద్దల సమక్షంలో రాజీ ప్రయత్నాలు జరిగినప్పటికీ ఫలితం లేకపోయిందని, తనను అవమానించిన మరికొందరిపైనా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిసింది. ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేసి, వివాహానికి నిరాకరించడం వల్ల తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని పేర్కొన్న బాధితురాలు,సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు నిర్వహించి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



తానూర్,జులై, 22(ప్రజా కలం): హరిత తెలంగాణే మన అందరి లక్ష్యం వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పిలుపునిచ్చారు, బుధవారం మండల కేంద్రమైన తానూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీకి పోలీసు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు, అనంతరం స్టేషన్‌లోని పాత నేరస్తుల రికార్డులు, కేసులకు సంబంధించిన దస్త్రాలు, ఇతర కీలక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, తదనంతరం పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్, ముథోల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ నాయక్, తానూర్ ఎస్సై షేక్ జుబేర్,తానూర్ సర్పంచ్ జాదవ్ సుగంధ, పోలీసు సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి శిశువులకు యూనిఫామ్ పంపిణీ



**- గ్రామ సర్పంచ్ నార్యయనాక్**

ప్రజా కలం గద్వాల ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దతండా గ్రామ పంచాయ తీలో చిన్న తండాకు అంగన్వాడి సెంటర్లో బుధవారం అంగన్వాడి శిశువులకు యూనిఫామ్ సర్పంచ్ నార్య నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ శిశువు లకు బాల అమృతం, మరియు గుడ్లు, పాలు, పౌష్టికాహారంతో పాటు, అన్నీ కూడా సక్రమంగా అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్ప,హనుమంతు, నరసిం హులు, తదితరులు పాల్గొన్నారు.

## గోనుపాడు లో పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది

**–డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే**

ప్రజా కలం జులై 22 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామంలో బుధవారం 25 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మజీద్, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో ఘనంగా ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్ 33వ శాఖ సినీ నటి ఆషికా రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



కోదాడ, జూలై 22(ప్రజా కలం న్యూస్ )

వస్త్ర వ్యాపార రంగంలో విశేష ఆదరణ పొందుతున్న మాంగళ్య షాపింగ్ మాల్ తన 33వ శాఖను కోదాడలో ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి ఆషికా రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరై దీప ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి అభిమానులతో మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 2012లో వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో వేగంగా విస్తరించింది. కోదాడలో ప్రారంభమైన ఈ 33వ శాఖతో స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు మరింత చేరువయ్యాయి. ఈ సందర్భంగా ఆషికా రంగనాథ్ మాట్లాడుతూ, కోదాడ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు విశేష ఆదరణ అందిస్తారని తనకు నమ్మకం ఉందని, వారి ఆశీర్వాదాలతో ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శాసన సభ్యురాలు నాలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకట రత్నం బాబు పాల్గొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే తమ విజయ రహస్యమని తెలిపారు. స్వంత చేనేత ఉత్పత్తులను ఆధునిక అభిరుచులకు అనుగుణంగా రూపొందిస్తూ వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. మహిళలు, పురుషులు, యువత, చిన్నారుల కోసం తాజా ఫ్యాషన్ దుస్తులతో పాటు వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ పెళ్లి వస్త్రాల కలెక్షన్లు మాల్‌లో అందుబాటులో ఉన్నాయి. రూ.99 నుంచి రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు లభ్యమవుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. కోదాడలో శాఖ ప్రారంభం కావడంతో ఇకపై స్థానిక ప్రజలు పెళ్లి, శుభకార్యాల కొనుగోళ్ల కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే అన్ని రకాల వస్త్రాలను కొనుగోలు చేసే అవకాశం కలిగిందన్నారు. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, త్వరలోనే మరో 10 కొత్త శాఖలను ప్రారంభించడంతో పాటు భవిష్యత్తులో తమిళనాడుకు కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాంగళ్య షాపింగ్ మాల్ చైర్మన్, ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలి

**రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**జూలై 15 నుంచి ఫ్రైట్ ఆన్ లారీ (ఫాలో ) సౌకర్యం నిలిపివేత**
**మార్క్‌ఫెడ్ సరఫరా చేసే ఎరువులకు మాత్రమే రవాణా ఛార్జీలు వసూలు చేయాలి**

ఖమ్మం, జూలై– 22( ప్రజా కలం న్యూస్ )

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎరువుల పంపిణీలో పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 2026 జూలై 15 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటివరకు అమలులో ఉన్న లిఫ్రైట్ ఆన్ లారీ (ఫాలో )లి సౌకర్యాన్ని నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మార్క్‌ఫెడ్ గిడ్డంగులు లేదా రేక్ హెడ్ల నుంచి సరఫరా అయ్యే ఎరువులకు సంబంధించిన రవాణా ఛార్జీలను మాత్రమే రైతుల నుంచి నిర్ణయించిన రేట్ల ప్రకారం వసూలు చేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నిర్ణయించిన రవాణా ఛార్జీల జాబితాకు అనుగుణంగానే వసూళ్లు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఆర్థిక నష్టం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందన్నారు.

ఎరువుల విక్రయానికి, రవాణా ఛార్జీల వసూళ్లకు వేర్వేరు రసీదు పుస్తకాలు నిర్వహించాలని, రైతుల సంతకాలతో ప్రత్యేక రసీదులు తప్పనిసరిగా జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పీఏసీఎస్ కార్యాలయం, ఎరువుల విక్రయ కేంద్రంలో రవాణా ఛార్జీల వివరాలను ప్రత్యేక బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. అలాగే పీఏసీఎస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, రైతులకు రవాణా ఛార్జీలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.

రవాణా ఛార్జీల వసూళ్లలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రతి లావాదేవీకి తప్పని సరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.



కంపెనీల నుంచి నేరుగా లిఖీూ విధానంలోలి సరఫరా అయ్యే ఎరువులకు ఎలాంటి రవాణా ఛార్జీలు వసూలు చేయరాదని స్పష్టం చేశారు.

ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరించాలని, ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఛార్జీలను మాత్రమే చెల్లించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు మొత్తాలు చెల్లించవద్దని సూచించారు. ఏవైనా అక్రమ వసూళ్లు జరిగినట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు.

ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేయరాదని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, విక్రయ సిబ్బంది తప్పని సరిగా అమలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం : తుంబూరు దయాకర్ రెడ్డి

**– విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుతో కేంద్రప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపాటు**
**– కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్**
**– ఏదులాపురంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం**

పాలేరు జులై 22( ప్రజా కలం న్యూస్ )

ఏదులాపురం మున్సిపాలిటీ పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరఫున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీపై పోలీసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. అరెస్టులకు, అక్రమ కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి



ప్రజా కలం జూలై 22 (గద్వాల ప్రతినిధి) మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గద్వాల యందు బుధవారం కళాశాల తెలుగువిభాగం వారి ఆధ్వర్యంలో ప్రధానాచార్యులు ఆచార్య షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతిని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా దాశరథి చిత్రపటమునకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. తదుపరి సభాధ్యక్షులు ఆచార్య షేక్ కలందర్ బాషా మాట్లాడుతూ...తెలుగు సాహిత్యం గర్వించే కవి దాశరథి కృష్ణమాచార్య అని, నిజాంకు వ్యతిరేకంగా సాగిన తొలి సాయుధ రైతాంగ పోరాటంలో ముందున్నాడని, నా తెలంగాణ కోటిరతనాల 'వీణ' అంటూ అక్షరహారాటం చేశాడని, నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేశారు, తెలంగాణ విముక్తి కోసం పాటుపడిన కవి, తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ అందించిన కవి దాశరథి అని కొనియాడారు. కళాశాల తెలుగు విభాగాధిపతి ఎంహెచ్ నాగభూషణం మాట్లాడుతూ దాశరథి బాల్యం – జీవితంలోని కొన్ని సంఘటనలు తెలియజేయడమే కాకుండా "కవితాపుష్పకం" కు ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ, తిమిరంతో సమరంకు కేంద్రసాహిత్య అకాడమీ అవార్డులు వచ్చాయని, వారి రచనా జీవితాన్ని కూడా విద్యార్థులకు పరిచయం చేశారు. తెలుగు , ఉర్దూ, ఆంగ్ల భాషలలో గొప్ప పాండిత్యం సంపాదించారని, దాశరథి జీవిత విశేషాలు, రచనాలు, అవార్డులు, బిరుదులు మొదలైన అంశాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె. చంద్రమోహన్, ఐ క్యు ఏసి కో ఆర్డినేటర్ ఏ రాధిక,తెలుగు అధ్యాపకులు శంకర్, వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాస్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## భూ వివాదం నేపథ్యంలో సర్పంచ్ భర్త పై దాడి

**–నిందితులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ డిమాండ్**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పావనం పల్లి గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో బుధవారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరి భర్త రామాంజనేయులు పై దాడి జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తుల కథనం ప్రకారం, భూ సమస్యపై మాట్లాడాలని చెప్పి రామాంజనేయులను పొలం వద్దకు పిలిపించగా, అక్కడికి 20 మందికి పైగా వ్యక్తులు చేరుకొని ఎలాంటి చర్చ లేకుండానే దాడికి పాల్పడ్డారని తెలిపారు. ప్రాణ భయంతో రామాంజనేయులు అక్కడి నుంచి పరుగు తీయగా, వెంబడించి మరి దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై, అలాగే ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, సర్పంచ్ రాజేశ్వరి ఎస్పీని కోరారు. ఒక గ్రామ సర్పంచ్ కుటుంబానికే ఈ పరిస్థితి ఎదురైతే సాధారణ ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని సర్పంచ్ రాజేశ్వరి కోరారు.

## అంతా మా ఇష్టం...

**తల్లికి వందనం పథకానికి బ్యాంకు లోన్ కి లింక్ పెడుతున్న బ్యాంకు అధికారులు**
**తల్లుల అకౌంట్లు హోల్డ్ పెడుతున్న బ్యాంకు అధికారులు..**
**ఆందోళన చెందుతున్న తల్లులు – ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న అధికారులు**
**బ్యాంక్ అకౌంట్ హోల్డ్ తీయాలని కోరుతున్న మహిళలు**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, జులై 22: ఎటపాక మండల పరిధిలో బ్యాంక్ అధికారుల తీరు మహిళలను ఆందోళనకు గురిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువులకు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కోకూడదని తల్లులకు అందిస్తున్న తల్లికి వందనం పథకం బ్యాంకు అధికారులతీరువల్ల శాపంగా మారుతోంది. తల్లికి వందనం నగదు అందితే పిల్లల అవసరాలు తీర్చ వచ్చని ఎదురు చేసిన తల్లులకు నిరాశ మిగులుతుంది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అన చందంగా తల్లిల పరిస్థితి మారింది.కాగా బుధవారంరాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం అమలు లో భాగంగాతల్లుల ఖాతాల్లో నగదు జమ చేసిన సంగతి తెలిసిందే.ఎటపాక మండల పరిధిలో బ్యాంకు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ అధికారులు ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. ఎటువంటి సమాచారం లేకుండా ఎలా అకౌంట్లు హోల్డ్ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని తల్లులు కోరుతున్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జూలై 22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న బోధన, సౌకర్యాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ తప్పనిసరిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయుల హాజరు రోజూ 90 శాతానికి తగ్గకుండా ఉండాలని పేర్కొన్నారు. నూతన విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ మిగిలి ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. బడికి తరచూ రాని, దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారు తరగతులకు వచ్చే విధంగా చొరవ చూపాలని అన్నారు. విద్యార్థుల అపార్ ఐడి నమోదు పూర్తి చేయాలని చెప్పారు. అపార్ ఐడి నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకి ఎవరికైనా ఆధార్ కార్డ్ లేనట్లయితే, వారు ఆధార్ కార్డు పొందేలా కృషి చేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో పిల్లల సంఖ్య మరింత పెంచేలా చూడాలన్నారు. అధునాతన బోధనా పద్ధతులు, బృంద చర్చలు, విద్యార్థులు – ఉపాధ్యాయుల ముఖాముఖి, నిరంతర ప్రోత్సాహం వంటి అంశాల ద్వారా చదువులో వెనుకబడిన పిల్లల ప్రగతికి పాటుపడాలన్నారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశాలు నిర్వహిస్తూ, అన్ని విషయాలు చర్చించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎం లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

## త్వరలో మళ్లీ 200 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ : ఎమ్మెల్యే బండ్ల

ప్రజాకలం జూలై 22 (గద్వాల ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు గద్వాల నియోజకవర్గం లోని ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ హాజరయ్యారు.
135 మంది మైనార్టీ మహిళా లబ్ధిదారులకు ఎమ్మెల్యే, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.
సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేయడం వేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శ్రీ శక్తి పథకంలో భాగంలో నియోజకవర్గంలో నిరుపేదలైన మైనార్టీ సోదరీమణులకు మహిళలకు కుట్టు మిషన్లు అందించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.మైనార్టీ కుటుంబాలు చాలా పెద్దగా ఉంటాయి వారికి వారికి జీవన ఉపాధి కొరకు కుట్టుమిషన్లు ప్రభుత్వం అందించడం జరుగుతుంది . ఈ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఇంటిదగ్గర కుట్టు మిషన్ ను ద్వారా ఉపాధిని పొందే విధంగా కృషి చేయాలని ఆర్థికంగా మైనార్టీ మహిళలు కూడా ఎదగాలని తెలిపారు.మా ప్రాంతంలో మైనార్టీలు చాలామంది ఉన్నారు. 135 మాత్రమే వచ్చాయి ఇంకా 300 పైగా చైర్మన్ మంజూరు చేయించి మైనార్టీలకు మహిళలకు సహకరించాలని కోరారు.
అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది బస్సులలో మహిళలకు ఉచితం సౌకర్యం అదేవిధంగా మహిళా సంఘాలలో వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలు కూడా ఆర్థికంగా బలోపితం కావాలని ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది కోటి మంది మహిళలను



కోటీశ్వరాలను చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. మైనార్టీ సంక్షేమానికి, అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఐఐఐటి విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా

# నాణ్యమైన విద్యాబోధన సాగాలి

**- నైపుణ్యాల పెంపుతో అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలపై దృష్టి**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్, జులై 22(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఐఐఐటి విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే నాటికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలకు పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని తెలిపారు.విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బందికి కూడా మెరుగైన పని వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. క్యాంపస్‌లో నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, పరిశు



భ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాడమిక్, డిజిటల్, క్రీడా సదుపాయాల విస్తరణతో పాటు విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఇచ్చారు. అనంతరం బాసరలో ప్రతిపాదిత నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, తహసీల్దార్ పవన్ చంద్ర, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరింత బాధ్యత పెరిగింది




**– ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి జులై 22 : ప్రభుత్వ విప్ పదవి పార్టీకి, ప్రజలకు మధ్య కీలకమైన వారధిగా పనిచేసే బాధ్యతగా భావిస్తున్నానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు మంత్రి హోదా కల్పించిన సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, వివిధ సంఘాల నాయకులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విప్ పదవి ద్వారా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అత్యంత ముఖ్యమైన కర్తవ్యమని తెలిపారు. ప్రజలతో పార్టీకి మధ్య బలమైన అనుసంధానంగా ఈ బాధ్యతను నిర్వర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తనకు మంత్రి హోదా కల్పించినప్పటికీ, విప్ పదవి పూర్తి స్థాయి క్యాబినెట్ మంత్రి హోదాతో భిన్నమైనదని ఆయన స్పష్టం చేశారు. క్యాబినెట్ మంత్రులు ప్రభుత్వ విధానాల నిర్ణయాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటారని, విప్ మరియు సహాయ మంత్రులు ఆ సమావేశాల్లో పాల్గొనకపోయినా, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజా సేవలో సమాన బాధ్యత వహిస్తారని వివరించారు. విప్‌గా తనపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని పేర్కొంటూ, పార్టీని బలోపేతం చేయడం, ప్రజల్లో పార్టీకి మద్దతు పెంపొందించడం, ఎమ్మెల్యేలందరిని సమన్వయం చేయడం, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచి, మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తనకు అత్యంత ప్రాధాన్యతనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ గౌరవాన్ని కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే కి, శ్రీ రాహుల్ గాంధీ కి, శ్రీమతి ప్రియాంక గాంధీ కి, అలాగే శ్రీమతి సోనియా గాంధీ కి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హన్వాడ మండలానికి చెందిన కావలి సిద్దార్థనీట్ ఎంట్రెన్స్ టెస్ట్ లో 465 మార్కులు సాధించిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మైత్రి యాదయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, తులసి రాం నాయక్, కేశవులు, తుప్పలి ఆంజనేయులు, బొక్కి రాములు, కావాలి శ్రీను , వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామాల అధ్యక్షులు మరియు వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రమాణ స్వీకారోత్సవం

**- ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్**



మరిపెడ ప్రజాకలం న్యూస్ జూలై 22
మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో బుధవారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ హాజరయ్యారు వారితోపాటు మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మరియు వైస్ చైర్పర్సన్ సునీత రవీందర్ రెడ్డిలు హాజరై మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికను నిర్వహించారు నూతనంగా ఎన్నుకోబడిన నలుగురు కో ఆప్షన్ సభ్యుల పేర్లు కో ఆప్షన్ సభ్యులుగా గుండగాని వెంకన్న కో ఆప్షన్ సభ్యులుగా షేక్ ఆజిజ్ పాషా కో ఆప్షన్ సభ్యులుగా షేక్ సలీమా తాజోద్దీన్ కో ఆప్షన్ సభ్యులుగా దేవరశెట్టి శ్రీలత లక్ష్మీనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన సభ్యులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా నూతన కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి కి కూడా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ రెడ్డి పిసిసి పరిశీలకులుగా ఆఫీస్ ఖాన్ మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి కౌన్సిలర్లు మెరుగు రాము జాటోత్ సురేష్ తిరుపతి కాంతమ్మ కరన్ సింగ్ జియో రమేష్ నీలా లచ్చిరాం రాములు గంట్ల గౌతంరెడ్డి గంట్ల సుజాత మైపాల్ రెడ్డి బోడ భాస్కర్ బేబీ రవి పార్వతి యుగంధర్ భద్రమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సూరబోయిన ఉప్పలయ్య

**- కే సముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకట్ రెడ్డి**

మరిపెడ ప్రజాకలం న్యూస్ జూలై 22 : మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో గుండెపూడి గ్రామానికి చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు సుమారు రెండు లక్షల ఎనబై ఏడు వేల (2.87.500) రూపాయలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సూరబోయిన ఉప్పలయ్య మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకటరెడ్డి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో 8 మంది లబ్ధిదారులకు అందజేత వివరాలు బై రోజు వినోద రేఖ రామతార గుండాగని వీరయ్య సైదమ్మ బైరోజు పద్మ పసునూటి మంగతాయారమ్మ బోడపట్ల లింగన్న శరత్ కుమార్ లకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సురబోయిన ఉప్పలయ్య మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని పేద ప్రజలకు కష్టకాలంలో అవసరానికి అండగా ఈరోజు సీఎంఆర్ నిలిచింది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పనిసరిగా నెరవేరుస్తుంది అన్నారు గతంలో కూడా రెండు లక్షల రుణమాఫీ మహిళలకు ఉచిత



బస్సు 200 యూనిట్ల కరెంటు బిల్లు ఫ్రీ మరియు పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేసింది ముందు ముందు కూడా ఇంకా మిగిలిపోయిన హామీలను కూడా ప్రతి ఒక్కటి తప్పకుండా నెరవేరుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం దామోదర్ రెడ్డి రేఖ శ్రీను వడ్లకొండ బాబు గుండాగాని వెంకన్న బైరోజు నాగేంద్ర చారి బింగి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

# వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచన

పాలేరు జూలై 22(ప్రజా కలం న్యూస్ )
కూసుమంచి మండలంలోని రైతువేదికలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వాటి వల్ల వ్యవసాయ రంగంపై ఏర్పడే ప్రభావాల నేపథ్యంలో తదుపరి కార్యాచరణ రూపకల్పనపై మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని, తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం కూసుమంచి మండలంలో 53 శాతం వర్షపాతం లోటు నమోదైందని, ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే రేపటి నుంచి గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, ప్రతి సోమవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు సంయుక్తంగా రైతులకు ఆ వారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సూచనలతో కూడిన సలహా పత్రాన్ని అందజేస్తాయని



తెలిపారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, విద్యుత్, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి హామీ తదితర శాఖల అధికారులు తమ తమ శాఖల కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. రైతులకు అవసరమైన సేవలు, సలహాలు సమయానికి అందేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా లో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**







నిర్మల్ జూలై 22 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుదువారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:** ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.
**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:** ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం... వృథాగా పోతున్న తాగునీరు

**- ఝరి(బి)లో పంచాయతీ కార్మికులతోనే లీకేజీ మరమ్మతులు**



తానూర్, జులై 22(ప్రజా కలం): తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీల కారణంగా శుద్ధి చేసిన తాగు నీరు వృథాగా పోతున్న ఘటన గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తోంది, పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీలను సకాలంలో మరమ్మతు చేయకపోవడంతో ప్రతిరోజూ విలువైన తాగునీరు నేల పాలవుతుండగా సంబంధిత అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, లీకేజీల కారణంగా వీధుల్లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఒకవైపు తాగునీటిని పొదుపుగా వినియోగించాలని ప్రభుత్వం విస్తృతంగా అవగాహన కల్పిస్తుండగా మరోవైపు శుద్ధి చేసిన తాగునీరు వృథా కావడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, సంబంధిత అధికారుల నుంచి తక్షణ చర్యలు లేకపోవడంతో గ్రామస్థుల ఇబ్బందులను గుర్తించిన గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం చొరవ తీసుకుని లీకేజీ ఉన్న ప్రాంతంలో మరమ్మతు పనులు చేపట్టారు, పైప్‌లైన్‌ను బాగు చేసి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో గ్రామస్థులు పంచాయతీ సిబ్బందిని అభినందించారు, ఇకనైనా మిషన్ భగీరథ అధికారులు గ్రామంలోని పైప్‌లైన్ వ్యవస్థను పూర్తిస్థాయిలో పరిశీలించి లీకేజీలను శాశ్వతంగా నివారించాలని, తాగునీటి వృథాను అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా అందేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గోదావరి పుష్కరాలు--2027: ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయండి - నిజామాబాద్ సీపీ

# భద్రత, ట్రాఫిక్‌పై ముందస్తు చర్యలు చేపట్టాలి: సీపీ సాయి చైతన్య




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జులై 22 :

నిజామాబాద్ జిల్లాలో,రాబోయే గోదావరి పుష్కరాలు--2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.

బుధవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పుష్కరాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి పుష్కరాలు అత్యంత ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక మహోత్సవమని,లక్షలాది మంది భక్తులు కమిషనరేట్ పరిధిలోని పుష్కర ఘాట్లకు వచ్చే అవకాశమున్నందున ప్రతి అంశాన్ని ముందుగానే ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా ప్రతి ఘాట్‌కు ప్రత్యేక భద్రతా ప్రణాళిక రూపొందించి,రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన సంఖ్యలో పోలీసు అధికారులు,సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.

ప్రత్యేక ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు

పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రవేశ,నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని,క్యూ లైన్లలో భారీ గేట్లు,హెచ్చరిక బోర్డులు,దిశానిర్దేశక సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వృద్ధులు, మహిళలు,చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్,పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

వాహనాల రద్దీని నియంత్రించేందుకు ఘాట్లకు దూరంగా తగిన పార్కింగ్ స్థలాలను గుర్తించి, అక్కడి నుంచి షటిల్ వాహనాల ద్వారా భక్తులను ఘాట్లకు తరలించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసి,ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

సీసీ కెమెరాలు,డ్రోన్లతో నిఘా

పుష్కర ఘాట్లు,పార్కింగ్ ప్రాంతాలు,ప్రధాన రహదారులు,ఇతర కీలక ప్రాంతాల్లో అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,వాటిని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి 24 గంటలపాటు నిరంతర నిఘా కొనసాగించాలని తెలిపారు.అవసరమైన చోట డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టి జనసమ్మర్దాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

హెల్ప్‌డెస్క్‌లు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉండాలి

ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లు,డిజిటల్ డిస్ప్లే బోర్డులు, హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని,తప్పిపోయిన చిన్నారులు,వృద్ధుల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.వైద్య, ఆరోగ్య,అగ్నిమాపక, రెవెన్యూ,మున్సిపల్, విద్యుత్,ఆర్టీసీ, నీటిపారుదల,విపత్తు నిర్వహణ శాఖలతో సమన్వయం పెంచి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.

పుకార్లపై కఠిన నిఘా

ప్రతి పుష్కర ఘాట్ వద్ద తాగునీరు, విద్యుత్,లైటింగ్, పారిశుద్ధ్యం,తాత్కాలిక మరుగుదొడ్లు,అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పుష్కరాల సమయంలో పుకార్లు,తప్పుడు ప్రచారాన్ని అరికట్టేందుకు సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ ఏసీపీలు ప్రకాశ్ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి,మల్లేష్,గోదావరి పరివాహక ప్రాంతాల సీఐలు,ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మోర్తాడ్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం: కాంగ్రెస్ నిరసన

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 22:

నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనకు నిరసనగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. అనంతరం ప్రధాని నివాసం ఎదుట నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితర అగ్రనాయకులపై పోలీసులు అప్రజాస్వామికంగా వ్యవహరించి, రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని ఆయన విమర్శించారు. నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులతో లాఠీచార్జి చేయించడం, దేశ ప్రజల గొంతుకగా నిలిచిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం తగదని ఆయన కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ. 2.25 లక్షల నిమ్స్ ఎల్‌ఓసీ మంజూరు

## బాధితుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 22:

పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అండగా నిలిచారు. నిజామాబాద్



జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన మాడవేడి బాలకుమార్ కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాధితుడి పరిస్థితిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ నిధుల నుండి వైద్య చికిత్స కోసం రూ. 2,25,000 విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులను పిలిపించి, వారికి ఈ ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు.తమ క్లిష్ట సమయంలో తక్షణమే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం భారీ ఆర్థిక సహాయం అందించినందుకు మాడవేడి బాలకుమార్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో తమకు పెద్ద వైద్య భరోసా లభించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు వేసిన వైన్స్‌కు రూ.2,000 జరిమానా!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 22 :

గ్రామాల్లో పరిశుభ్రత నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తప్పవని కమ్మర్‌పల్లి గ్రామపంచాయతీ అధికారులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని తుల్జా భవాని వైన్స్ యజమాని పరిశుభ్రత నిబంధనలను విస్మరించినందుకు అధికారులు రూ.2,000 జరిమానా విధించారు. గ్రామస్థుల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం:తుల్జా భవాని వైన్స్‌కు చెందిన ఖాళీ ప్లాస్టిక్ మద్యం బాటిళ్లు, వాడిన ప్లాస్టిక్ గ్లాసులను పద్ధతి లేకుండా పక్కనే ఉన్న డ్రైనేజీలో పడేస్తున్నారని, దీనివల్ల డ్రైనేజీ పూడుకుపోయి అపరిశుభ్రత తాండవిస్తోందని గ్రామస్థుల నుంచి అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై బుధవారం ఉ




పసర్పంచ్ కొత్తపల్లి అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు.రూ.2,000 జరిమానా.. కఠిన హెచ్చరికలు:అధికారుల తనిఖీల్లో డ్రైనేజీలో పెద్ద ఎత్తున ఖాళీ మద్యం బాటిళ్లు, ప్లాస్టిక్ గ్లాసులు పేరుకుపోయినట్లు స్పష్టమైంది. వైన్స్ అనుబంధంగా నడుస్తున్న పర్మిట్ రూమ్ వ్యర్థాలను కూడా ఇలాగే పడేస్తున్నట్లు అధికారులు ఆరా తీసి నిర్ధారించుకున్నారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణాన్ని సృష్టిస్తూ, ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్నందుకు గానూ వైన్స్ యజమానికి రూ.2,000 జరిమానా విధిస్తూ అక్కడికక్కడే రశీదు జారీ చేశారు. ఇకపై ఇటువంటి చర్యలు పునరావృతమైతే వైన్స్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేయడంతో పాటు మరింత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులంతా సహకరించాలి:ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి వ్యాపారి బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సొంత లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడితే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అధికారులు తేల్చి చెప్పారు.

# భువనగిరి దేశ్ముఖి మహిళా డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు స్వీకరణ

## ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీలత

భుదాన్ పోచంపల్లి జులై 21 (ప్రజా కలం )

ప్రత్యేక దశ ప్రవేశాలు (స్పెషల్ ఫేస్ అడ్మిషన్స్ )--2026-27 విద్యా సంవత్సరం .నికి దరఖాస్తులకు స్వీకరిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ , భువనగిరి ఏ దేశ్‌ముఖి, ప్రత్యేక దశ ప్రవేశాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా .కె. శ్రీలత ఒక ప్రకటన ద్వారా వివరాలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా భుదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో మరో అవకాశాలు కల్పిస్తున్నట్లు అన్నారు. ఎస్సీ అన్ని గ్రూపులు (B.Sc, MPC, MSC\T, BZC, MZC, B.COM CA, B.COM G, BA) ఎస్టీ (MPC-1, B.COM G-1) మరియు మైనారిటీ (BZC-1) సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన , విద్యార్థిని లకు 27-07-2026, ఉదయం 9.00 గంటలకు



అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షకు ఈ క్రింది వాటితో హాజరు కావాలని కోరడమైనది:కనీస ఎత్తు 152 సెం.మీ.కంటిచూపు:ా1.5 కంటే తక్కువ దుస్తుల నియమావళి ట్రాక్‌సూట్ టీ-షర్ట్,పాదరక్షలు రన్నింగ్ షూస్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రం 01-జనవరి -2026న లేదా ఆ తర్వాత జారీ చేయబడింది,2 ఫోటో కాపీలు,చదువు, ప్రవర్తన ధృవీకరణ పత్రం, ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు -- 2 ఫోటో కాపీలు,క్రీడలు/ఎన్‌సిసి/ఎన్.ఎస్.ఎస్/మాజీ సైనికుల ధృవీకరణ పత్రాలు (వర్తిస్తే) -- 2 ఫోటో కాపీలు

,పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌లు -- 5 కాపీలు,ఆధార్ కార్డు -- 2 ఫోటో కాపీలు,ధృవీకరణ కోసం అన్ని అసలు ధృవీకరణ పత్రాలను తీసుకుని రావాలి అన్నారు.

గమనిక అన్ని స్క్రీనింగ్ పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులు,ఖాళీ సీట్ల లభ్యత కు లోబడి మాత్రమే ప్రవేశం కల్పించబడుతుంది



# నారాయణరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: కోలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, భగత్ సింగ్ నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి అకాల మరణం చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్



హన్మంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం భగత్ సింగ్ నగర్‌లోని నారాయణరెడ్డి నివాసానికి వెళ్లిన కొలన్ హన్మంత్ రెడ్డి, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ బలోపేతానికి నారాయణరెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈకష్ట సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొలన్ హన్మంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన ఆత్మకు సద్గతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు భగత్ సింగ్ నగర్ కాలనీ నివాసితులు పాల్గొని నారాయణ రెడ్డికి నివాళులు అర్పించారు.

# ఉచిత కోర్సులకు ఉద్యోగాలకు సువర్ణ అవకాశము

## -ఇంచార్జ్ డైరెక్టర్ విహారి కృష్ణ



భుదాన్ పోచంపల్లి జులై 21 (ప్రజా కలం )

ఉచిత కోర్సులతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో సువర్ణ అవకాశం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోగలరని సంస్థ ఇంచార్జ్ డైరెక్టర్ విహారి కృష్ణ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భుదాన్ పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ రూరల్ సంస్థలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కోర్సులతోపాటు ఉచిత భోజనం సౌకర్యం కల్పిస్తున్నట్లు కోర్సులు పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించే అవకాశాలు ఉన్నాయని. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అకౌంట్స్ అసిస్టెంట్ - టాలీ ప్రైమ్ 2 నెలల కాలవ్యవధి దీ.జశీఎ ఉత్తీర్ణత,

బేసిక్ కంప్యూటర్ 2 నెలల కాల వ్యవధి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత,

కంప్యూటర్ హార్డ్‌వేర్ 3 నెలలు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత,అడ్వాన్స్‌డ్ వెల్డింగ్ 3 నెలలు పదవ తరగతి ఉత్తీర్ణత, ఆటోమొబైల్ - జుఎ టూ-వీలర్ సర్వీస్ టెక్నీషియన్ 2 నెలలు, పదవ తరగతి ఉత్తీర్ణత,

ప్రవేశాలకు చివరి తేదీ జూలై 27, 2026 అవసరమైన పత్రాలు ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించేటప్పుడు మీ ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి కాపీలు, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం మరియు ఫోటోలను వెంట తీసుకురావాలి.సంప్రదించవలసిన నంబర్లు 9133908000, 9133908111, 9133908222, 9948466111

# "నేను సైతం"తో సీసీటీవీలకు జియో ట్యాగింగ్

## డీవీఆర్ స్థానంలో ఎన్‌వీఆర్.. సెంట్రల్ మానిటరింగ్‌కు సీపీ ఆదేశాలు




శేర్లింగంపల్లి, జూలై 22 (ప్రజా కలం): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో "నేను సైతం'' కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేస్తూ సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణ, విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, దర్యాప్తులో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడంతో పాటు, కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కెమెరాను వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు.

ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ వ్యవస్థ పర్యవేక్షణకు ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించడంతో పాటు, వాటిని పోలీసు పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానం చేయాలని తెలిపారు.

డీవీఆర్‌కు బదులు ఎన్‌వీఆర్

కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం ఉన్న డీవీఆర్ (DVR) ఆధారిత సీసీటీవీ వ్యవస్థలను దశలవారీగా ఆధునిక ఎన్‌వీఆర్ (NVR) సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేయాలని సీపీ ఆదేశించారు. ఇందుకు అవసరమైన సాంకేతిక అనుమతులు, మౌలిక సదుపాయాలు కల్పించి, పోలీస్ స్టేషన్ల నుంచి ప్రధాన కంట్రోల్ సెంటర్ వరకు నెట్‌వర్క్ అనుసంధానాన్ని వేగవంతం చేయాలని సూచించారు.

సెంట్రల్ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, ఫుటేజీ నిల్వ, నేరాల దర్యాప్తుకు అవసరమైన ఆధారాల సేకరణ మరింత వేగవంతంగా, సమర్థవంతంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

వెండర్లకు పూర్తి బాధ్యత

సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన వెండర్లు వాటి నిర్వహణ, సాంకేతిక లోపాల పరిష్కారం, సేవల నిరంతర అందుబాటుపై పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్, సాఫ్ట్‌వేర్ వినియోగం, కెమెరాల నిర్వహణపై అధికారులు, సిబ్బంది, వెండర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ప్రజలకు సీపీ పిలుపు

"నేను సైతం" కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సీపీ డా. ఎం. రమేష్ పిలుపునిచ్చారు. నివాస గృహాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసు వ్యవస్థతో అనుసంధానం చేయాలని కోరారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతికతతో సైబరాబాద్‌ను మరింత సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దవచ్చని ఆయన తెలిపారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్రతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటాను: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పేర్కొన్నారు. బుధవారం చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ బిఆర్ఎస్ నాయకులు LIC రాజు మరియు చిప్ప రమేష్ అనారోగ్యంతో ఉన్నారని స్థానిక నాయకుల ద్వారా తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికీ వారి కుటుంబానికి ఎల్లపుడు మేము అండగా ఉంటామని దైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో చింతల్ డివిజన్ మాజీ అధ్యక్షులు మహ్మద్ రఫీ, సీనియర్ నాయకులు సాంబయ్య, ఉప్పలయ్య, సామ్రాట్, లక్ష్మన్, చందు, శ్రీధర్, ప్రభాకర్, జహంగీర్, బాలు నేత, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సూరారం సిఐ బాలరాజుకు శుభాకాంక్షలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సూరారం పోలీస్ స్టేషన్ నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నియమితులైన K. బాలరాజుని ఎ.సుశాంత్ గౌడ్ మరియు ఎ.వేణుగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. బాలరాజు గతంలో జీడిమెట్లలో సిఐగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ప్రజలతో మమేకం అయ్యి ఒక వైపు శాంతీ భద్రతలను మరో వైపు నేరస్థుల పాలిట కఠినంగా ఉంటూ ప్రజల గుండెలో సుస్థిర స్తనాన్ని సంపాదించుకున్నారు. మళ్ళీ సూరారం స్టేషన్ కి రావడం చాలా సంతోషకారమన్నారు. సిఐ మాట్లాడుతూ.... శాంతి భద్రతలు కాపాడడంలో మీ అందరి సహకారం తప్పనిసరి అని తెలిపారు.

## బచ్పన్ విద్యార్థుల జగన్నాథ రథయాత్ర వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) చింతల్ వెంకటేశ్వరనగర్ లోని బచ్పన్ పాఠశాలలో బుధవారం టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కోటిరెడ్డి, పాఠశాల అకడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ పూర్ణిమ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర వేడుకలు



విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. ఈనేపథ్యంలో కోటిరెడ్డి భక్తి శ్రద్ధలతో జగన్నాథుని పూజించి విద్యార్థులతో కలిసి రథయాత్ర వేడుకల్లో పాల్గొన్నారు. పుట్టిల్లు అయిన గుడిచ ఆలయం నుంచి పూరీ జగన్నాథ స్వామి ఆలయానికి తిరుగు ప్రయాణమై బహుదా యాత్ర మొదలైన సందర్భంలో బచ్పన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులందరు కలిసి రథయాత్రను నిర్వహించారు. ఇందులో కోలాటం, మేళ తాళాలు, జై జగన్నాథ, జై సుభద్ర, జై బలరామ అనే నినాదాలతో పాఠశాల చుట్టూ సర్వ శోభాయమానంగా రథ యాత్ర కొనసాగించి ప్రసాదాల వితరణ చేయటం జరిగింది. విద్యార్థులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో రథయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని స్కూల్ యాజమాన్యం తెలిపింది.

## పరివర్తనాత్మక తరగతి గదుల ద్వారా నాణ్యమైన అభ్యసనం"

### ఉపాధ్యాయ శిక్షణను సందర్శించిన ఏఎంఓ డి.వేణు

మేడిపల్లి జూలై 22(ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "పరివర్తనాత్మక తరగతి గదుల ద్వారా నాణ్యమైన అభ్యసనం" అంశంపై నిర్వహిస్తున్న మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) డి.వేటు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న వినూత్న బోధనా పద్ధతులను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్య ప్రసాద్ కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారుశిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ?



## కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి:సిపిఎం




ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలని సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ భీమండి చేశారు. బుధవారం
విద్యార్థుల పట్ల
న్యూఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీనీ వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న. విద్యార్థులపై పాశవిక లాఠీచార్జిని ఖండిస్తూ అక్రమ కేసులను ఎత్తివేయాలనీ
సోనం వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతుబజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...
న్యూఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పాశవికంగా లాఠీ చార్జ్ చేసి అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేసి నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు.
నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకతను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈసమస్యలపై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులను అరెస్టు చేయడం, లాఠీలతో రక్తం వచ్చే విధంగా కొట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. అరెస్టు చేసిన విద్యార్థులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని వేధించడం ఆపాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహించి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని గత కొద్దిరోజులుగా ఆమరణ దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమని వెంటనే బేషరతుగా విడుదల చేయాలన్నారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత ఆ బాధ్యతలను విస్మరించి ప్రజా ఉద్యమాలను అణచివేయడం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి పాలన చేయాలనుకుంటే ప్రభుత్వ మనుగడ సాధించలేదన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, ఈ.దేవదానం, కే.శీను, మల్లారెడ్డి, ఆంజనేయులు, దుర్గ నాయక్, తిమ్మప్పలు పాల్గొన్నారు.

## మేడిపల్లి లయన్స్ క్లబ్ నూతన కమిటి ప్రమాణ స్వీకారం

### జిల్లా గవర్నర్ హాజరు..

### కొత్త బృందంతో లయన్స్ క్లబ్ సామాజిక సేవలకి మరింత శక్తి

మేడిపల్లి జూలై 22(ప్రజాకలం న్యూస్)

మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లిలోని ఓ హోటల్ లో జోనల్ చైర్ పర్సన్ నాదం గౌడ్ అధ్యక్షతన నూతన ప్రతినిధుల పదవి స్వీకార వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా 320ఫ్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2026--27 సంవత్సరానికి ఎన్నికైన కొత్త నాయకులుగా రాజోజు నరసింహాచారి అధ్యక్షుడిగా, మేకల మల్లేషం ప్రధాన కార్యదర్శిగా, పల్లె బాలరాజు కోశాధికారిగా లయన్ హరికృష్ణ రెడ్డి ఇన్స్టాలేషన్ అధికారిగా వ్యవహరించి నియమ నిబంధనలను తెలుపుతూ పదవి స్వీకార ప్రమాణం చేయించారు. జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన నాయకులు తమ అభియోగాల్లో క్లబ్ సేవల పరిధిని విస్తరించడం, ఆరోగ్యశిబిరాల నిర్వహణ,విద్యా శిక్షణ కార్యక్రమాలు, వృద్ధులకు సహాయ చర్యలు,ఇతర సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో కృషిచేయడానికి తగు సూచనలు ఇస్తూ సంకల్పం వ్యక్తం చేశారు. జోనల్ చైర్పర్సన్ నాదం గౌడ్ మాట్లాడుతూ మేడిపల్లిలో లయన్స్ క్లబ్ ఏర్పడిన రెండు సంవత్సరాల లోపే ఘట్కేసర్ లో క్లబ్ ఏర్పాటు చేశామని,ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ఉత్తమ లయన్స్ క్లబ్ గా




మేడిపల్లి క్లబ్ పేరు తెచ్చుకుందని చెప్పారు.మేడిపల్లి లయన్స్ క్లబ్ ఈ సంవత్సరం అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టనుందని,ఆ రీత్యా సమగ్ర పథకాలు త్వరలో ప్రకటిస్తామని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లయన్ రమణారెడ్డి,జైన రమేష్ లయన్ కన్న పరశురాములు, లయన్ లవ్ కుమార్ రెడ్డి, లయన్ చొప్పరి శ్రీనివాస్. మేడిపల్లి, ఘట్కేసర్ లయన్ సభ్యులు హాజరయ్యారు.మేడిపల్లి లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు విజయవంతంగా జరగడానికి సహకరించిన జిల్లా గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డికి, జిల్లా లయన్స్, స్థానిక లయన్స్ సభ్యులకు లఘు ప్రధాన కార్యదర్శి మేకల మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి పునాది లాంటిది:

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)
కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన



షాపూర్ నగర్‌లోని నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు 'సర్ ఓట్ మ్యాపింగ్' కార్యక్రమానికి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'సర్ ఓట్ మ్యాపింగ్' కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, బూత్ స్థాయి కార్యకలాపాలపై నాయకులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఎల్వోలతో సమన్వయం పరుచుకుంటూ నూతన ఓట్లను నమోదు చేయుటతో పాటు నకిలీ ఓట్ల తొలగింపునకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

## బీజేపీ తో పౌర ప్రాథమిక హక్కులకు భంగం

### రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్ పై ఆగ్రహం
### యువత శాంతియుత నిరసనలకు కాంగ్రెస్ మద్దతు
### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జులై 22,(ప్రజా కలం)

ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ పై శాంతియుత నిరసనలు చేపట్టిన యువతపై నిరంకుశంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. యువత ప్రాథమిక హక్కులను అణిచివేసేందుకు బీజేపీ కేంద్ర సర్కార్, ప్రధాని మోడీ సర్కార్ కుట్రలు చేస్తుందని కెఎల్ఆర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని విద్యార్థులు, యువత న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని కిచ్చెన్న కోరారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సహా ప్రధాని నరేంద్రమోడీ రాజీనామా చేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీస్ లాఠీలు ఝులిపించి కేసులతో వారి భవిష్యత్ తో ఆటలు ఆడుకుంటుందని కేంద్రంపై కిచ్చెన్నగారు మండిపడ్డారు. బీజేపీ పక్షపాత దోరణి, జవాబుదారి తనాన్ని మరిచి మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని కెఎల్ఆర్ ఆరోపించారు. మహేశ్వరం అసెంబ్లీ సహా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర వైఖరిని నిరసిస్తూ శాంతియుత ఆందోళనలకు దిగిన విషయాన్ని గుర్తు చేశారు.



# డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నల్లంకి ధనరాజ్ గౌడ్

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం

## అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

మహేశ్వరం,జులై 21 (ప్రజా కలం ):

డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్లంకి ధనరాజ్ గౌడ్ నియమితులయ్యారు.. ఈ మేరకు పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జారీ చేసిన నియామక పత్రాన్ని నియోజకవర్గ ఇంచార్జి కేఎల్ఆర్, పిసిసి సభ్యుడు దేపా భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ధనరాజ్ గౌడ్ మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తానని వెల్లడించారు.. డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, క్రియాశీలక కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి నిర్ణయాలతో పార్టీ బలోపితానికి కృషి చేస్తానని ధన్ రాజ్ గౌడ్ తెలిపారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఇన్చార్జ్ కే ఎల్ ఆర్, పిసిసి సభ్యుడు దేపా భాస్కర్ రెడ్డి లకు ధనరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

- కందుకూరు చౌరస్తాలో విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం
- అరెస్టు చేసిన రాహుల్ గాంధీ ని విద్యార్థులపై లాఠీచార్జ్ ని ఖండించిన
-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొడపు వెంకటేష్ గౌడ్
-పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి -మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి
-మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణ నాయక్ -మండల అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి

మహేశ్వరం,జులై 22,(ప్రజా కలం)

నీట్ పేపర్ లీక్ పై అక్రమంగా అరెస్టు చేసిన రాహుల్ గాంధీ ని విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండిస్తూ కందుకూర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ మండల



అధ్యక్షులు సొడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి. మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి. మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణ నాయక్. మండల అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి. కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు మాజీ పిఎస్ఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి. బీసీ సెల్ మండల అధ్యక్షులు సరికొండ జగన్ మాజీ ఉప సర్పంచ్ గుండా సుధాకర్ రెడ్డి వార్డు సభ్యులు సొడపు శేఖర్ గౌడ్ సిరిగిరి కవిత జంగాచారి వరికుపల బాబు. ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు గాదె కుమార్ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి. అఫ్జల్ బేగు. రామ్ రెడ్డి. సరికొండ జగన్ ఎగిడి కృష్ణ పాండురంగారెడ్డి. పెరుమల శేఖర్. మహేందర్. పాముల శ్రీశైలం. విజయ్. రాజశేఖర్ రెడ్డి. గాండ్ల నవీన్. ఫయాజ్. ఎగిడి జగదీష్ ప్రశాంత్ సల్మాన్ అనిల్ ఎన్ఎస్ఈఐ మండల అధ్యక్షులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## - రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుల అరెస్ట్ ను ఖండిస్తూ నిరసన తెలిపిన

## - రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి

మహేశ్వరం, జులై 22, (ప్రజా కలం)

రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుల అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం జిల్లల్ గూడ గ్రామంలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుల అరెస్ట్ ను ఖండిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే కేంద్ర ప్రభుత్వం పోలీసులు తోటి లాఠీచార్జి చేపించి దారుణమైన పరిస్థితి తీసుకొచ్చిందని దీనికి స్పందించి వెంటనే ప్రధానమంత్రి మోడీ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ పారిజాత నరసింహ రెడ్డి , మహేశ్వరం నియోజక వర్గం లోని మీర్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ చల్లా బాల్ రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ ప్రెసిడెంట్ సిద్దాల శ్రీశైలం,ప్రశాంతి హిల్స్, డివిజన్ ప్రెసిడెంట్ ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి ,నాదర్ గుల్,బడంగ్పేట్, బాలాపూర్, డివిజన్ అధ్యక్షులు జిల్లా సెక్రటరీ పైళ్ల శేఖర్ రెడ్డి జిల్లా నాయకులు మహిళా నాయకురాళ్లు డివిజన్ నాయకులు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, విద్యార్థులు, యువకులు పెద్దఎత్తున నిరసన తెలిపారు.



# ద్వారకామాయి కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షుడిగా కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

## జనరల్ సెక్రటరీగా కరుణాకర్ యాదవ్

మహేశ్వరం, జులై 22,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం జిల్లెలగూడ జిహెచ్ఎంసి 59వ డివిజన్ పరిధిలోని ద్వారకామాయి కాలనీలో మాజీ కార్పొరేటర్ సిద్దల బీరప్ప ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశంలో కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, భద్రత, దేవాలయాల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా కరుణాకర్ యాదవ్, ఖజానాదారుగా (ట్రెజరర్) పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా సందీప్ గౌడ్, రవీందర్ రెడ్డి, సలహాదారుగా రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రవీందర్ కుమార్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా, నూతన కమిటీ కాలనీలోని దుర్గాపోచమ్మ ఆలయం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్వహణ బాధ్యతలను కూడా స్వీకరించింది. ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, భక్తులకు మెరుగైన



సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో కాలనీ సభ్యులు పురుషోత్తం, సంకత్, ప్రసాద్, అమర్, అక్కు జైన్, మల్లేష్, లక్ష్మీ నరసింహతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీ నివాసితులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సిద్దల బీరప్ప మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, నూతన కార్యవర్గం కాలనీ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, దేవాలయాల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ నూతన కమిటీకి సహకరించి కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రైవేటు పాఠశాలలపై దౌర్జన్యాలకు పాల్పడితే చర్యలు తప్పవు



కూకట్ పల్లి, జులై 22, ప్రజా కలం ప్రతినిధి: ప్రైవేట్ పాఠశాలల పై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ట్రస్మా నాయకులు మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమెకు సంఘం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేసింది. విద్యార్థి సంఘాల పేరుతో, కుల సంఘాల పేరుతో, ఆర్టిఐ యాక్టివిష్టుల పేరుతో పాఠశాల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు.

డబ్బు వాసులే ప్రధానంగా ఇలాంటి వారు పాఠశాలల నిర్వహకులను ఇబ్బంది చేస్తున్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా ఉప్పల్ ప్రాంతంలో కొందరిపై కేసులు నమోదు అయినట్లు కూడా ఆమెకు తెలిపారు.

కఠిన చర్యలు తీసుకుంటాం: వసుళ్ళకు పాల్పడుతున్నటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి తమకు స్పష్టమైన హామీని ఇచ్చారని వారు ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల నిర్వహకుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న వారిని ఉపేక్షించవద్దని సూచించారు.

ఎవరు డబ్బులు డిమాండ్ చేసిన వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని ట్రస్మా సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిరు ఆంజనేయులు, ఉప్పల్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పలు పాఠశాలల కరస్పాండెంట్స్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదు

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేసిన శంషాబాద్ మండలం ప్రకాష్ నగర్ కాలనీ

శంషాబాద్, జులై 22, (ప్రజా కలం)

శంషాబాద్ పట్టణం లోని ప్రకాష్ నగర్ కాలనీ మధ్యలో మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని



ఈరోజు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు నర్ర పాండు నర్రగిరి మాట్లాడుతూ ప్రకాష్ నగర్ కాలనీలో ఎక్కువ మంది హిందువులు నివాసం ఉంటున్నారు అలాంటి కాలనీ దగ్గరలో మసీదును నిర్మించడం వల్ల రెండు మతాల మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉన్నందువల్ల తక్షణమే మసీదు నిర్మాణాన్ని ఆపేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక సందర్భాలలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకపోవడం వల్ల ఈరోజు కలెక్టర్ నారాయణ రెడ్డి గారికి కలిసి సమస్యను వివరించినట్లు నర్రగిరి తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్ర శ్రీను వాసులు నర రామారావు మక్కల చంద్రశేఖర్ మక్కల ప్రేమ్ కుమార్ మక్కల రాజు , మక్కల జలంధర్ తదిరదులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలో ఎస్జీటీలకు మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ శిక్షణ ముగింపు

## - జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు




మహేశ్వరం, జూలై 22, (ప్రజా కలం)

మహేశ్వరం మండలంలోని భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లకు మూడు రోజులపాటు (20 జులై నుండి 22 వరకు) నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ఇన్–సర్వీస్ శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసిందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ శిక్షణలో ప్రధానంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచే లక్ష్యంతో రెమిడియేషన్ తరగతుల నిర్వహణ విధానంపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ప్రతి వారం రెండు రోజులపాటు మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4.00 గంటల వరకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో ఒక గంటపాటు రెమిడియేషన్ తరగతులు నిర్వహించే విధానాన్ని వివరించారు.రెగ్యులర్ తరగతి బోధనకు ఆటంకం కలగకుండా, అభ్యసన సామర్థ్యాలను ఇంకా సాధించని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు, ఇప్పటికే మంచి సామర్థ్యం కలిగిన విద్యార్థులకు వారి ప్రతిభను మరింత బలోపేతం చేసే విధంగా వివిధ కృత్యాలు నిర్వహించాలని సూచించారు. ఆటలు, పాటలు, చురుకైన కార్యకలాపాల ద్వారా ఆనందదాయకంగా బోధించే పద్ధతులను ప్రదర్శించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.అలాగే కంప్యూటర్ విద్య, సమ్మిళిత విద్య (ఇంక్లూసివే ఎడ్యుకేషన్ ), స్కూల్ సేఫ్టీ, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు తదితర అంశాలపై కూడా సమగ్రంగా శిక్షణ అందించారు. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించారు.

శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి శ్రీ వెంకటేశ్వర్లు గారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించాలని, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిపై ప్రత్యేక దృష్టి సారించాలని పలు సూచనలు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మహేశ్వరం మండల విద్యాధికారి డా. వి. కస్నా నాయక్ గారు కోర్స్ డైరెక్టర్గా వ్యవహరించారు. రిసోర్స్ పర్సన్స్గా వి.ఎల్. ఆనంద్ కుమార్, సి.పి. నాయుడు, పి. మహేష్, డి. కృష్ణ సేవలందించారు. కార్యక్రమంలో తుక్కుగూడ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, డీఆర్పీ రంగారెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించిన టిపిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, జులై 22,(ప్రజా కలం)

హైదరాబాద్ గాంధీభవన్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టిపిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎస్ఐఆర్ జరుగుతున్న తీరును పరిశీలించి ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని కోరారు.



# నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## - రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుల అరెస్ట్ ను ఖండించి నిరసన వ్యక్తం చేసిన - రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి

## - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి

మహేశ్వరం, జులై 22, (ప్రజా కలం)

రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుల అరెస్ట్ ను ఖండిస్తూ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుగుణ రెడ్డి పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జిల్లల్ గూడ లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ పై విద్యార్థులు పెద్ద ఎత్తున శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తూ విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వం తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకొని ధర్నా చేస్తున్న రూపాయి దారులు చేయడం సరికాదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ శాఖ మంత్రి రాజీనామా చేసి ప్రధాని విద్యార్థులకు క్షమాపణ వెంటనే చెప్పాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

## ఢిల్లీలో ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం పట్ల నిరసన తెలిపిన బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, జులై 22,(ప్రజా కలం)

నీట్ పేపర్ లీకేజీ చేసి విద్యార్థులను మానసిక ఆందోళనకు కారణమైనమోడీ ప్రభుత్వానికి నిరసనగా ప్రశాంతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీలతో విరుచుకుపడి మానవత్వం మరిచి మోడీ ప్రభుత్వం చేసిన ఆటవిక అరాచకానికి మోడీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలని బాలాపూర్ మండల



కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాఠీలతో తూటాలతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని విద్యార్థుల జీవితాలతో ఆట ఆడుతున్న విద్యాశాఖ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థులపై హిట్లర్ పాలన తలపించే విధముగా విద్యార్థులపై పోలీసులు విరుచుకోపడ్డ తీరును వ్యతిరేకిస్తుంది సిపిఐ పార్టీ మోడీ ప్రభుత్వానికి పరిపాలించే నైతిక హక్కు లేదని నిరుద్యోగులను నిరాశలో వారి జీవితంపై నీళు చల్లే విధముగా మీ ప్రభుత్వం నడుస్తుందని మీ ప్రభుత్వం వచ్చాక విద్యార్థుల భవిష్యత్తు అంధకారములో మగ్గుతుందని మీరు విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే తీరుకు నిరసనగా సిపిఐ పార్టీ విద్యార్థులకు మద్దతుగా మోడీ గారు రాజీనామా చేయాలని ప్రజల పక్షాన సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్న కాంగ్రెస్

## రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ చిత్రపటాన్ని నిరసన చేస్తూ దగ్ధం చేసిన బీజేపీ మీర్ పేట డివిజన్ అధ్యక్షులు బిక్షపతి చారి

మహేశ్వరం, జులై 22,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్‌పేట్



సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ చిత్రపటాన్ని నిరసన చేస్తూ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ విదేశీ నిధులు మరియు బాహ్య ప్రభావాల సహాయంతో దేశంలో కృత్రిమ ఉద్యమాలను ప్రోత్సహిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కేంద్ర ప్రభుత్వంపై కుట్రలు జరుగుతున్నాయనే ఆరోపణలు చేశారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 58 డివిజన్ అధ్యక్షులు బిక్షపతి చారి ప్రధాన కార్యదర్శి ఇంద్రావతి రావినాయక్ ఫోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రావుల మల్లేష్ సైదులు మాజీ కార్పొరేటర్లు ఏ భీమ్రాజ్ నందు గౌడ్ చేవ్వ శ్రావణ్ రాజ్ కుమార్ నవారు శ్రీనివాస్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు జిల్లా నాయకులు బడంగ్పేట్ సర్కిల్ బీజేపీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలియచేయడం జరిగింది.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జేఎన్టీయూహెచ్ పాత్ర పై సమగ్ర నివేదిక

కూకట్ పల్లి, జులై 22, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయ పాత్ర పై 80 పేజీల సమగ్ర నివేదికను సమర్పించినట్లు తెలంగాణ ఉద్యమకారుడు గేయ రచయిత కవి డా. రాజేష్ ఖన్నా తెలిపారు. ఈ సందర్భంగా



రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఉద్యమంలో పాల్గొన్న విశ్వవిద్యాలయ ఉద్యమకారులను సత్కరించడం, ఉద్యమంలో పాల్గొన్న విశ్వవిద్యాలయం విద్యార్థి ఉద్యమ నాయకులకు సూపర్ న్యుమరి పోస్టులను సృష్టించి అయినా సరే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి. ఉద్యమంలో పాల్గొన్న అవుట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులను జూన్ 2, 2014 నుండి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. విశ్వవిద్యాలయ విద్యార్థి మరియు అధ్యాపక ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మరియు ఎంపీలుగా అవకాశాలు కల్పించాలి. మరియు విశ్వవిద్యాలయ ఉద్యమ చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచాలి అని కోరారు.

# మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, మౌలిక సదుపాయాల కొరత తీవ్రం

## - ఖాళీలను వెంటనే భర్తీ చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, -జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బాక రామచందర్

మహేశ్వరం, జూలై 22: (ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం సిపిఎం బృందం ఆస్పత్రిని సందర్శించి వైద్య సేవలు, సిబ్బంది పరిస్థితి, మౌలిక సదుపాయాలను పరిశీలించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో మంజూరైన 14 మంది వైద్యుల పోస్టులకు ప్రస్తుతం కేవలం 6 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, దీంతో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని అన్నారు. ఖాళీగా ఉన్న అన్ని వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలోని మండల కేంద్రంలో




పోస్ట్‌మార్టం కేంద్రం లేకపోవడంతో మృతదేహాలను ఉస్మానియాకు తరలించాల్సి వస్తోందని, దీనివల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా న్యూరాలజీ, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ విభాగాలకు స్పెషలిస్ట్ వైద్యులను వెంటనే నియమించాలని, ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. ఇప్పటి వరకు ఈ ఆసుపత్రికి ప్రత్యేక బడ్జెట్ లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈఎన్టీ (చెవి--ముక్కు--గొంతు) విభాగం లేకపోవడం వల్ల ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకే హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో సమయం, డబ్బు వృథా అవుతున్నాయి. కాబట్టి ఆసుపత్రిలో ఈఎన్టీ స్పెషలిస్ట్ వైద్యుడిని నియమించి, అవసరమైన సౌకర్యాలతో ఈఎన్టీ విభాగాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నుంచి నాలుగు నెలలకు ఒకసారి మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, ప్రస్తుతం వారికి నెలకు కేవలం రూ.11,200 మాత్రమే వేతనం అందుతోందని తెలిపారు. వారికి కనీసం రూ.26,000 వేతనం చెల్లించడంతో పాటు ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆసుపత్రికి, హైదరాబాద్‌కు రాకపోకల కోసం తగిన బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుక్క, పాము కాటుకు అవసరమైన మందులు అందుబాటులో లేవు. దీంతో బాధితులు ఇతర ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. కాబట్టి ఈ మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గోరింకల నరసింహ, మహేశ్వరం మండల కార్యదర్శి ఏర్పుల శేఖర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కరత్, మహేశ్వరం మండల కమిటీ సభ్యులు అలువాల రవికుమార్, కందుకూరు మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్, కందుకూరు మండల కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్, అంకగళ్ల కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోదాసు నరసింహ, డివైఎఫ్ఐ మహేశ్వరం మండల కార్యదర్శి మునుగని ప్రశాంత్, రైతు నాయకులు పాలకూర నాగేష్, పిట్టల రవి, మునుగని గిరీష్, మునుగని వంశీ, ఎల్గాపల్లి యాదయ్య, కాల్వ రమేష్, అందె మహేష్, నక్క సత్తయ్య, నక్క సురేష్ పాల్గొన్నారు.

# రాహుల్ అరెస్టుతో రగిలిన కాంగ్రెస్

## -రాహుల్ అరెస్టు.. నీట్ అక్రమాలపై కాంగ్రెస్ ఫైర్..




పటాన్‌చెరు, జులై 22 (ప్రజా కలం) ప్రతినిధి

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నాయకుల అరెస్టులు, జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో జరిగిన అక్రమాలకు నిరసనగా పటాన్‌చెరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీరంగూడ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలపై న్యాయమైన విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు,యువతపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణిచివేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని,రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులు కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ధర్నాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు..

# నీట్ అక్రమాలపై గజ్వేల్‌లో కాంగ్రెస్ నిరసన

## ప్రధాని మోదీ రాజీనామా చేయాలని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్




గజ్వేల్:22 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

నీట్ పరీక్షా అక్రమాలపై నిరసనగా గజ్వేల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్,అమిత్ షా దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు తూంకుంట అంక్షారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ,నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనలపై పోలీసుల లాఠీచార్జి చేయడం,ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, విజయమోహన్,పీసీసీ నాయకుడు నాయిని యాదగిరి,మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,ఆత్మ కమిటీ చైర్మన్ కనకయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి,మండల నాయకులు సుఖేందర్ రెడ్డి, కర్ణాకర్,ఐలయ్య, నర్సింలు,మాసనపల్లి షాదులా, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి,సర్పంచులు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌కు రూ.16.53 కోట్ల వరం

## -రూ.16.53 కోట్లతో అమీన్‌పూర్ అభివృద్ధికి మంత్రి వివేక్ శంకుస్థాపన..

పటాన్‌చెరు,జులై 22 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్,బీరంగూడ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.16.53 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు తెలంగాణ కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగారాలు,గనులు,భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్‌పూర్



సర్కిల్--47లో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ నిధులతో బీరంగూడ (వార్డు--270), అమీన్‌పూర్ (వార్డు--271) ప్రాంతాల్లో సీసీ రహదారులు, భూగర్భ మురుగు కాలువలు, వర్షపు నీటి కాలువలు, స్మశానవాటిక అభివృద్ధి, సెంట్రల్ మీడియన్ నిర్మాణంతో పాటు పలు మౌలిక సదుపాయాల పనులు చేపట్టనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు..

# ప్రజాస్వామ్యంపై దాడి.. కాంగ్రెస్ ఆగ్రహం

## -కేంద్రంపై నీలం మధు తీవ్ర విమర్శలు..

పటాన్‌చెరు, జులై 22 (ప్రజా కలం) ప్రతినిధి

రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష నేతల అరెస్టులు ప్రజాస్వామ్యంపై దాడేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు . అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో లోక్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ,రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తోందని ఆరోపించారు. నీట్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నదని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వీర్లపల్లి శంకర్,డాక్టర్ సి. రోహిన్ రెడ్డి, మెట్టు సాయికుమార్, మోత రోహిత్,ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



## వార్షిక హెల్త్ ఇన్సూరెన్స్ సమీక్ష..

# ఆర్థిక భద్రతకు తెలివైన అడుగు

### - వైద్య ఖర్చుల పెరుగుదలతో పాలసీ సమీక్ష అవసరం
### - మారుతున్న జీవనశైలికి తగ్గట్టు కవరేజీ ఉండాలని నిపుణుల సూచన

హైదరాబాద్, జూలై 22(ప్రజా కలం ప్రతినిధి)

ప్రస్తుతం దేశంలో వైద్య సేవల ఖర్చులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని ప్రతి ఏడాది సమీక్షించడం అత్యంత అవసరమని బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ (కమర్షియల్) శ్రీ అమర్నాథ్ సక్సేనా పేర్కొన్నారు. జీవితంలో కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య అవసరాలు, వయస్సు, జీవనశైలి మారుతున్న కొద్దీ హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీ కూడా వాటికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యోగ మార్పులు, పెళ్లి, కుటుంబంలో కొత్త సభ్యుల చేరిక, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యతలు వంటి కారణాలతో ఆరోగ్య రక్షణ అవసరాలు మారుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో పాత కవరేజీ సరిపోకపోవచ్చని, వార్షిక సమీక్ష ద్వారా అవసరమైన మేరకు ఇన్సూరెన్స్ మొత్తాన్ని పెంచుకోవచ్చన్నారు.

అలాగే ఇన్సూరెన్స్ సంస్థలు తరచూ కొత్త పథకాలు, మెరుగైన ఫీచర్లు, తక్కువ వెయిటింగ్ పీరియడ్లు, వెల్‌నెస్




ప్రయోజనాలు, ప్రివెంటివ్ హెల్త్ చెక్‌అప్స్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నాయని తెలిపారు. పాలసీని సమీక్షించకపోతే ఈ ప్రయోజనాలను కోల్పోయే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

క్లెయిమ్ చేయని ప్రతి ఏడాదికి అనేక సంస్థలు క్యుములేటివ్ బోనస్ (సీబీ) అందిస్తాయని, దీని ద్వారా అదనపు ప్రీమియం లేకుండానే బీమా కవరేజీ పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ బోనస్‌ను సక్రమంగా వినియోగించుకోవాలంటే పాలసీని ప్రతి సంవత్సరం పరిశీలించడం అవసరమన్నారు. ముందుగా ఉన్న వ్యాధులకు సంబంధించిన వెయిటింగ్ పీరియడ్‌లు సంస్థలవారీగా మారుతాయని, తక్కువ వెయిటింగ్ పీరియడ్ లేదా మెరుగైన నిబంధనలు కలిగిన పాలసీలు అందుబాటులో ఉంటే వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ప్రయోజనకరమని సూచించారు. దేశంలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, అవయవ మార్పిడి వంటి చికిత్సల ఖర్చులు లక్షల్లో ఉండటంతో ప్రస్తుతం ఉన్న కవరేజీ సరిపోతుందో లేదో కూడా ప్రతి ఏడాది అంచనా వేయాలని సూచించారు. అవసరమైతే సమ్ ఇన్సూర్డ్ పెంపుతో పాటు క్రిటికల్ ఇల్నెస్ కవర్ వంటి అదనపు రక్షణలను కూడా తీసుకోవాలని పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్‌ను ఒకసారి కొనుగోలు చేసి మరిచిపోయే పాలసీగా కాకుండా, జీవిత అవసరాలకు అనుగుణంగా నిరంతరం సమీక్షించాల్సిన ఆర్థిక రక్షణ సాధనంగా చూడాలని అమర్నాథ్ సక్సేనా సూచించారు. ప్రతి ఏడాది సమీక్ష ద్వారా కుటుంబానికి మెరుగైన రక్షణతో పాటు భవిష్యత్తులో వచ్చే వైద్య ఖర్చులను సమర్థంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.



## మల్కాజిగిరి స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

మల్కాజిగిరి, జూలై 22(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి దుర్గా భవనీ హై స్కూల్,ఓల్డ్ మల్కాజిగిరి విద్యార్థులకు మరియు టీచర్లకు దాదాపు 235 మందికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు జీడి రజిని సంపత్ గౌడ్ మాట్లాడుతూ కంటి పరీక్షలలో కళ్ళద్దాలు మరియు కాట్రాక్ట్ సర్జరీ వచ్చినవారికి ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి జీడి రాకేష్ గౌడ్,కోశాధికారి రంగోజు నటరాజ్,క్లబ్ సభ్యులు జీడి సంపత్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,సతీష్ పాఠశాల యజమాని వెంకటేష్ ఇంచార్జ్ ఉష,పాల్గొనారు.

## మల్కాజిగిరి లో జాతీయ కాంగ్రెస్ నాయకుల అరెస్టుకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

మల్కాజిగిరి,జూలై22(ప్రజా కలం ప్రతినిధి)

ఢిల్లీలో కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసనలో ప్రధానమంత్రి మోడీ



దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా బిజెపి పాలనలో జరిగిందని, ఒక్క పరీక్షను కూడా కేంద్ర ప్రభుత్వం సక్రమంగా నిర్వహించలేదని కోట్లాదిమంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఇలాంటి వాటిని ప్రశ్నించే విద్యార్థులపై లాటించార్జ్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇలాంటి వాటిని ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ జాతీయ నాయకులను రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ లతో పాటు పలు నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రి రాజీనామా చేయాలన్నారు. జాతీయ పార్టీ ఆదేశాలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ పిట్టల శ్రీనివాస్,జీడి సంపత్ గౌడ్,జి ఎన్ వి సతీష్ కుమార్,వైనాల ప్రవీణ్ వినోద్ యాదవ్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,కన్నెమల నాగరాజు, బ్రహ్మయ్య,సిరిగిరి రాజు, ధరన్,పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయం



### - వర్షానికి తడిసి ముద్దవుతున్న ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ఫైల్స్
### -ఎప్పుడు కూలిపోతుందో అంటూ భయం భయంగా పనిచేస్తున్న ఉద్యోగాస్తులు
### -మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి
### - బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్

మహేశ్వరం, జులై 22, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయం వర్షాలకు ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి పరిస్థితుల్లో ఎమ్మార్వో కార్యాలయం ఉంది. ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగాస్తులు ఎప్పుడు ఎమ్మార్వో కార్యాలయం పులి మీద పడుతుందో అంటూ బిక్కు బిక్కుమంటూ ఉద్యోగాస్తులు పనిచేస్తున్న పరిస్థితి నెలకొంది. మహేశ్వరం ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణసంకటంలో ఉద్యోగులు ప్రజలు వర్షం వస్తే ఆఫీసులోని ప్రతి టేబుల్‌పైనా నీరు కారుతుండటంతో బకెట్లు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. దాదాపు 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ప్రతిరోజూ వచ్చే పౌరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేయాల్సి వస్తోంది. భారీ ఆదాయం శూన్య






వసతులు మండలానికి చెందిన కోట్ల విలువైన భూ రికార్డులు, ముఖ్యమైన డాక్యుమెంట్లు ఈ కార్యాలయంలోనే ఉన్నాయి. రోజువారీగా రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్నప్పటికీ, కార్యాలయ మౌలిక వసతులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఈ ప్రాంతం నుండి మూడు పర్యాయాలుగా శాసనసభ్యురాలిగా ప్రాతినిధ్యం



వహిస్తున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యేకు ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితిపై కనీస అవగాహన, పట్టింపు లేకపోవడం విచారకరం అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరగకముందే రంగారెడ్డి జిల్లా కలెక్టర్, తెలంగాణ ప్రభుత్వం మరియు స్థానిక శాసనసభ్యురాలు తక్షణమే జోక్యం చేసుకోవాలి. నిలిచిపోయిన ఎమ్మార్వో ఆఫీస్ నూతన భవన నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టాలని శ్రవణ్ డిమాండ్ చేశారు.

# గజ్వేల్ లో తెలంగాణ తల్లి విగ్రహం చేయి ధ్వంసం

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఫిర్యాదు





గజ్వేల్:22 జూలై (ప్రజా కలం )

గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీ ఢీకొనడంతో విగ్రహం చేయి విరిగిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహానికి నష్టం కలగడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఓవర్‌లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విగ్రహాల రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే జీఎం ను కలిసిన జోనల్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు

మల్కాజిగిరి,జూలై22(ప్రజా కలం ప్రతినిధి)

ఇటీవల సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ లో జరిగిన ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ఘనవిజయం సాధించిన నూతన కార్యవర్గం, అధ్యక్ష,కార్యదర్శులు బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ను,వివిధ అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. జోనల్ అధ్యక్షులు వై లక్ష్మీపతి, సెక్రెటరీ పి గోపాల కృష్ణ, అడిషనల్ సెక్రెటరీ ఎం భద్రయ్య,కోశాధికారి శ్రీ శ్యామ్ రావు, వివిధ డివిజన్ల బ్రాంచీల నుంచి వచ్చిన కార్యకవర్గ సభ్యులు ఉద్యోగ సంఘాల నాయకులు జిఎం ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి ఎం ను నూతన కార్యవర్గ కమిటీ సభ్యులము మర్యాదపూర్వకంగా కలవడంతో పాటు పరిచయ కార్యక్రమం చేసుకోవడం జరిగిందని చెప్పారు.



## శ్రీ చైతన్య స్కూల్ డ్రైనేజ్ వాటర్ మహేశ్వరం ఊర చెరువులోకి డ్రైనేజ్ వాటర్

### ఎలాంటి పర్మిషన్ లేకుండా సిసి రోడ్డు పగలగొట్టి డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన మహేశ్వరం శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్

మహేశ్వరం, జులై 22,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ యజమాన్యం ఎలాంటి పర్మిషన్ లేకుండా సి సి రోడ్డు పగలగొట్టి డ్రైనేజ్ పైప్ లైన్ వేశారు. శ్రీ



చైతన్య స్కూల్ డ్రైనేజ్ వాటర్ మొత్తం ఊర చెరువులోకి వేశారు. శ్రీ చైతన్య స్కూల్ డ్రైనేజ్ వాటర్ కారణంగా చెరువులో ఉన్న వాటర్ కలుషితం అవడంతో పాటు చెరువులో ఉన్న చాపలు కూడా మృతి చెందే అవకాశం ఉంది. ఇంత జరుగుతున్న గ్రామపంచాయతీ అధికారులు గ్రామ కార్యదర్శి ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. శ్రీ చైతన్య స్కూల్ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మించుకోలేక ఆ డ్రైనేజ్ వాటర్ స్కూల్ వద్ద పొంగిపొర్లి దుర్వాసన వస్తున్న పట్టించుకోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఇప్పుడు ఏకంగా ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజ్ వాటర్ చెరువులకే కలపడం గ్రామ ప్రజలను ఆందోళనకు గురి చేస్తుందని శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# ఎస్ఐఆర్‌కు వేగం.. అధికారులకు కఠిన ఆదేశాలు..

## -గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి.. అధికారులకు కఠిన ఆదేశాలు..

పటాన్‌చెరు, జులై 22 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని




జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో సహాయ ఓటరు నమోదు అధికారులు,బీఎల్ఓ సూపర్వైజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్ఐఆర్ పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద ఓటర్ల పరిశీలన,పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ,ఓటర్ల వివరాల డిజిటలీకరణ ప్రక్రియలను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి దశను క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు, డిప్యూటీ కమిషనర్లు,మున్సిపల్ కమిషనర్లు,సహాయ ఓటరు నమోదు అధికారులు, బీఎల్ఓ సూపర్వైజర్లు పాల్గొన్నారు..

# 25 ఏళ్ల భూ వివాదానికి ముగింపు.

## తొగుట సిఐ లతీఫ్ చొరువతో పరిష్కారం. కృతజ్ఞతలు తెలియజేసిన ఇరువర్గాల రైతులు.

దుబ్బాక ప్రజాకలం జూలై 22.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ముంగాస్ పల్లి గ్రామంలో గత 25 ఏళ్లుగా కొనసాగుతున్న భూ వివాదానికి పోలీసుల చొరవతో పరిష్కారం



లభించింది. బుధవారం తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ మానస, గ్రామ సర్పంచ్ ఆసియా ఇక్బాల్ ఆధ్వర్యంలో ఇరుపక్షాలను గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి, గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు నిర్వహించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చి వివాదాన్ని పరిష్కరించారు. ఈ సందర్భంగా పట్టాదారులు కొత్త రాజేశ్వరరావు, కొత్త భాస్కర్, కొత్త సతీష్, కొత్త కిష్టయ్య, కొత్త శ్యామ్‌రావు పోలీసు అధికారులు, సర్పంచ్, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తాతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ వేళ.. పృథ్వీరాజ్ చేయూత

## - ఓటు హక్కు పరిరక్షణకు పృథ్వీరాజ్ అండ.. బీఎల్ఓలకు ప్రోత్సాహం..

పటాన్‌చెరు,జులై 22 (ప్రజా కలం) ప్రతినిధి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న బూత్



స్థాయి అధికారులు (బీఎల్ఓ) ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ,ఏఎన్ఎం సిబ్బందికి మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలోని ఎండీఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా వారి సేవలను గుర్తిస్తూ బ్యాగులు, గొడుగుల కిట్లను అందజేశారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో నిబద్ధతతో పనిచేస్తున్న బీఎల్ఓలు, ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ, ఏఎన్ఎం సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతి పౌరుడు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని సవరణ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తమ సేవలను గుర్తించి ప్రోత్సాహం అందించిన మాద్రి పృథ్వీరాజ్‌కు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు..మీ ఓటు..మీ హక్కు..మీ ఓటు పరిరక్షణ మా బాధ్యత అనే నినాదంతో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఎండీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు..



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి

## పీసీఆర్, పీఓఏ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి -- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




సంగారెడ్డి, ప్రతినిధి జూలై 22( ప్రజా కలం): పీసీఆర్, పీఓఏ చట్టాలను జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం, పీసీఆర్, పీఓఏ చట్టాల అమలుపై సమీక్షా సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో చోటుచేసుకునే ఎస్సీ, ఎస్టీలపై వివక్ష, అట్రాసిటీ ఘటనలను అత్యంత బాధ్యతాయుతంగా పరిగణించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులోకి రాని వాస్తవ ఘటనలను రెవెన్యూ, పోలీసు అధికారులు గుర్తించి, వాస్తవమైన ప్రతి కేసును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. బాధితులకు చట్టప్రకారం అందాల్సిన రక్షణ, సహాయం, ఆర్థిక ఉపశమనం, న్యాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆర్డీవోలకు ఆదేశించారు. 2022 నుండి ఇప్పటివరకు జిల్లాలో నమోదైన 144 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఆర్థిక ఉపశమనం కింద సుమారు రూ.2.58 కోట్ల నిధులు అవసరమవగా, ఇప్పటివరకు రూ.1.74 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అందులో 37 మంది బాధితులకు రూ. 68,87,500/- విడుదల చేసినట్లు, మిగిలిన అర్హులైన బాధితులకు ఆర్థిక ఉపశమనం అందజేసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు వివరించారు.

సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై జిల్లా కలెక్టర్ డీఎస్పీలను కేసుల వారీగా వివరాలు అడిగి తెలుసుకుని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. దర్యాప్తును నిర్ణీత గడువులో పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని, గ్రామ, మండల స్థాయి కమిటీల ద్వారా అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలని అన్నారు.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, 2026 జూన్ నెలాఖరు వరకు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 31 కేసులు నమోదయ్యాయని తెలిపారు. అందులో 12 కేసులు దర్యాప్తు దశలో ఉండగా, 19 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రతి కేసులో బాధితులకు పూర్తి రక్షణ కల్పిస్తూ, చట్టప్రకారం సత్వర న్యాయం అందేలా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి జగదీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, ఏసీపీలు, డీఎస్పీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు రాజేందర్, దేవుజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసనకారులపై లాఠీచార్జ్ ప్రజాస్వామ్యంపై దాడి

## మహమ్మద్ సుల్తానా ఉమర్.

దుబ్బాక ప్రజాకలం జూలై 22.

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన నిరుద్యోగ యువత, ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అలాంటి వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.

ప్రజల గొంతును అణచివేయడం కాకుండా, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు ముందుకు రావాలని సూచించారు. ఢిల్లీలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యసహాయం, తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, నీట్ పేపర్



లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా.. సంగారెడ్డిలో ఆందోళనలు

**రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ మంగళవారం ముంబై- హైదరాబాద్ నేషనల్ హైవే దిగ్బంధం.**

**బుధవారం సంగారెడ్డి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ**

**నేడు 1000 మంది కాంగ్రెస్ పార్టీ నేతలు,**

**కార్యకర్తలతో కలిసి నల్ల టీషర్ట్స్ ధరించి అయిదు కిలోమీటర్లు ర్యాలీ చేస్తాం**

**రాహుల్ గాంధీ ఆందోళన చేసినన్ని రోజులు సంగారెడ్డిలో ఆందోళనలు జరుగుతూనే ఉంటాయి**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సంగారెడ్డి ప్రతినిధి జులై 22( ప్రజా కలం):

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై విచక్షణారహితంగా లాటిఛార్జ్ చేయడం, ఢిల్లీలో ప్రధానమంత్రి ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయడానికి నిరసనగా సంగారెడ్డి పట్టణంలో బుధవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన రాంనగర్ రామ మందిరం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం గంజు మైదానం వద్ద మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామ్ నగర్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ ఐబీ చౌరస్తా, బైపాస్ రోడ్, బసవేశ్వర చౌక్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా, కలెక్టరేట్, న్యూ బస్టాండ్ మీదుగా తిరిగి రామ్ మందిర్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు రాహుల్ గాంధీకి మద్దతుగా నినాదాలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. జగ్గారెడ్డి తన భార్య నిర్మలను బైక్ మీద కూర్చోబెట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి విలేకరులతో మాట్లాడారు. మూడు రోజులుగా విద్యార్థులు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నారు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయింది.మూడో సారి మోదీ ప్రధాని అయినా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




ఎపర్ లీకేజీల ఘటనను నిరసిస్తూ వేలాది మంది విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారుఅని అన్నారు.

ఢిల్లీలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయి

ఆందోళన చేస్తున్న విద్యార్థులను దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారు కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ ఘటనని నిరసిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ ఇంటిని ముట్టడిస్తే అరెస్ట్ చేశారని అన్నారు.

విద్యార్థులకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు విద్యార్థులకు మద్దతుగా ప్రతి రోజు నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్ ఖండనీయం:

## రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాల దుర్గాప్రసాద్.

దుబ్బాక ప్రజాకలం జూలై 22.

ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలకు మద్దతుగా శాంతియుతంగా ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీతో పాటు పలువురు



కాంగ్రెస్ ఎంపీల అరెస్టును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ అంశంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్ల వినియోగం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చ నిర్వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

శాంతియుత నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం చేసిన బీఎల్ఓలకు ఘన సన్మానం.

దుబ్బాక ప్రజాకలం జూలై 22.

రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో సమగ్ర ఓటర్ నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా బీఎల్ఓలు



మరియు సంబంధిత అధికారులను ఘనంగా సన్మానించినట్లు గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్ తెలిపారు. బుధవారం గ్రామ రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభలో ఎస్ఐఆర్ ప్రక్రియలో విశేషంగా కృషి చేసిన బీఎల్ఓలు, అధికారులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఓటర్ నమోదు కార్యక్రమాన్ని గ్రామంలో అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణలో ప్రతి అర్హుడి పేరును నమోదు చేయడంలో గ్రామ ప్రజలు అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, ఈసీ జనార్ధన్, ఉపసర్పంచ్ మర్యాల స్వామి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, వీవోఏ శోభ, వార్డు సభ్యులు, బీఎల్ఓలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇది శాంతియుత నిరసనకారుల ప్రవర్తన కాదు..

## -ఇది పూర్తిగా అరాచకం, చట్టాన్ని ధిక్కరించే చర్య..

## - కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి విభజన రాజకీయాలు చేస్తోందని బీజేపీ ఆరోపణ

గజ్వేల్:22 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే చిత్రపటాలను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ,నీట్ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో చర్చకు అవకాశం ఉన్నప్పటికీ రోడ్లపై నిరసనల పేరుతో రాజకీయ నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. నిరసనలు శాంతియుతంగా, చట్టబద్ధంగా జరగాలని,హింస,ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం,భద్రతా సిబ్బందిపై దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. పేపర్ లీక్ వంటి ఘటనలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్యం,శాంతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేశం ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షుడు టేకులపల్లి బాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎల్కంటి సురేష్,సీనియర్ నాయకులు జిల్లా రమేష్,పిట్ల పోచయ్య,కౌన్సిలర్ చందా అశోక్ యాదవ్,చెప్యాల వెంకట్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్,మడుగురి నరసింహ ముదిరాజ్,బారు అరవింద్, ఇప్ప స్వామి,కొట్టాల మల్లేశం,కాశమైన సందీప్ కుమార్,కొంతం సుధాకర్, మేడ పర్వతాలు,అంజి,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన.

## రాయపోల్ మండలంలోని నాలుగు గ్రామాల్లో గ్రామసభలు.

దుబ్బాక ప్రజాకలం జూలై 22.

రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి, రాంసాగర్, ముంగిసపల్లి, యెల్కల్ గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, గజ్వేల్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాబు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను



ఉద్దేశించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ వానాకాలంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వరికి బదులుగా జొన్న, సజ్జ, రాగులు, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ వంటి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు.

ప్రభుత్వం అందిస్తున్న ఫార్మ్ పాండ్స్ సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వర్షపు నీటిని నిల్వ చేసి అవసరమైన సమయంలో జీవనాధార నీటిపారుదల అందించవచ్చని తెలిపారు. మూడు బృందాలుగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏపీఓ జనార్ధన్ తమ బృందాలతో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం, పారిశుధ్యంపై ప్రత్యేక గ్రామసభ

## రిమ్మనగూడలో ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

గజ్వేల్: 22 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మల్కగల్ల కరుణాకర్, గజ్వేల్ ఎంపీడీఓ మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్య కార్యక్రమాల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు




అవగాహన కల్పించారు.వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం,నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవడం,దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అధికారులు వివరించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాచకొండ నర్సింలు,పంచాయతీ కార్యదర్శి భాను,వార్డు సభ్యులు,జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు అజహరుద్దీన్,ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం,జీపీఓ వేణు, ఏఈఓ సచిన్,ఎస్‌హెచ్‌జీ సీసీ నాగరాజు,ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,వీఓఏలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అగ్రిగేటర్ సంస్థల దోపిడీ, చిల్లి గవ్వ మిగలని కార్మికులు,డ్రైవర్లు

## అడ్డుకట్ట వేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ డిమాండ్

## గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు టీఆర్ఎస్ మద్దతు

సిటీ బ్యూరో:జులై 22:ప్రజాకలం ప్రతినిధి

స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి అగ్రిగేటర్ సంస్థల చేతిలో మోసపోతున్న గిగ్ వర్కర్లు, డ్రైవర్లకు వెంటనే న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.టీఆర్ఎస్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ..అగ్రిగేటర్ సంస్థల దోపిడీ కారణంగా కార్మికులు, డ్రైవర్లు రోడ్డున పడుతున్నా రని వెల్లడించారు.రోజంతా కష్టపడి పనిచేస్తున్నా..చివరకు ఒక్క పైసా కూడా మిగలని పరిస్థితి తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా చార్జీలు, రేట్లు పెంచాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, సంబంధిత అగ్రిగేటర్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి గిగ్ వర్కర్లకు, డ్రైవర్లకు న్యాయం చేయాలని,సరైన రేట్లు దక్కేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గిగ్ వర్కర్లు బ్రేక్‌డౌన్ ఆందోళన చేసే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు.ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉ ందని అభిప్రాయపడ్డారు.కష్టపడి పనిచేసే పేద గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్ల వైపు ప్రభుత్వం నిలబడాలని, వారి సమస్యలను త్వరితగతిన తీర్చాలని హెచ్చరించారు. బాధితుల తరఫున తెలంగాణ రక్షణ సేన ఎల్లవేళలా అండగా ఉంటుందని,వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.



# టీజీఎస్పీడీసీఎల్ ఆఫీస్ వద్ద విద్యుత్ ఆర్టిసన్ల మెరుపు ధర్నా

## ఏపీఎస్ఆఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్

## భట్టి విక్రమార్క, అద్దంకి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

హైదరాబాద్, జూలై 22 (ప్రజాకలం) :

తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ముందు వేలాది మంది ఆర్టిసన్ కార్మికులు భారీఎత్తున ధర్నా నిర్వహించారు. సుమారు 23,600 మంది కాంట్రాక్ట్ కార్మికులను గత ప్రభుత్వం ఆర్టిసన్స్‌గా గుర్తించినప్పటికీ, వారికి చెందాల్సిన ఏపీఎస్ఆఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయకుండా 1947 నాటి స్టాండింగ్ ఆర్డర్స్ వర్తింపజేసి అన్యాయం చేసిందని నాయకులు ఆరోపించారు.గతంలో సమ్మె చేపట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జోక్యం చేసుకుని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు పై ఇచ్చిన హామీలను అధికారులు ఇప్పటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను ప్రశ్నిస్తే బాధ్యతారాహిత్యంగా సమాధానాలు ఇస్తూ, ఉద్యోగాల నుండి తొలగిస్తామంటూ బెదిరించడం సరికాదని మండిపడ్డారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆర్టిసన్ల పాత్ర కీలకమని గుర్తుచేస్తూ, ప్రజా ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. స్పందించకుంటే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ నాగేశ్వర్, అలాగే టీవీఏఈ జాక్ రాష్ట్ర చైర్మన్ సంకు సతీష్ రెడ్డి, కో-చైర్మన్ సుదాగని శ్రీధర్ గౌడ్, కన్వీనర్లు ఎస్. సాయిలు, చంద్రారెడ్డి, కో-కన్వీనర్ చందర్ సింగ్, వైస్ చైర్మన్లు సంతోష్ నాయక్, చింతల ఎల్లయ్య, జాయింట్ సెక్రటరీలు అలీ ఖాన్, ఎన్. వెంకన్న, ట్రెజరర్ పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ సీసీఐ పునరుద్ధరించాలని బీఆర్ఎస్ డిమాండ్

## సీఎం రేవంత్ రెడ్డికి ,కేటీఆర్ బహిరంగ లేఖ

## సీసీఐ సాధన సమితితో కలిసి వినతిపత్రం ఇస్తామని వెల్లడి

సిటీ బ్యూరో:జులై 22: ప్రజాకలం ప్రతినిధి

ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కర్మాగారాన్ని వెంటనే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశం పై ప్రభుత్వం తమ వైకరిని స్పష్టం చేయాలని కేటీఆర్ సీఎం.రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.కాగా బీఆర్ఎస్ ప్రతినిధుల బృందంతో కలిసి ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసిన విషయాన్నిఆయన లేఖలో పేర్కొన్నారు. సీసీఐ ప్లాంట్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తే ప్లాంట్‌ను ప్రారంభించ డానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి రాయితీలు గానీ, అధికారిక ప్రతిపాదన గానీ అందకపోవడం వల్లే ఈ ప్రక్రియ ఆలస్యమవుతోందని కేంద్రం తేల్చి చెప్పిందని తెలిపారు.గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు, తాజాగా సీఎం గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆదిలాబాద్ సీసీఐని తెరిపిస్తామని ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి విస్మరించారని కేటీఆర్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీసీఐ పునరుద్ధరణ కోసం కేసీఆర్ ప్రధానికి లేఖ రాశారని, టీఎస్-ఐపాస్ కింద రాయితీలు ఇవ్వడానికి, కేంద్రంతో కలిసి 49:51 లేదా 51:49 నిష్పత్తిలో భాగస్వామ్యానికి, లేదా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకునేందుకు సిద్ధమని నాడు ప్రకటించిన విషయాన్ని లేఖలో పేర్కొన్నారు.



మరోవైపు ఆదిలాబాద్‌లోని వేలాది కుటుంబాల ఉపాధి, జిల్లా పారిశ్రామిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీసీఐ పునరుద్ధరణపై రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వైఖరి ఏమిటో స్పష్టం చేయాలన్నారు. రూ. 250 కోట్ల రాష్ట్ర వాటా పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా? లేదా వివరణ ఇవ్వాలన్నారు. సీసీఐకి టీఎస్-ఐపాస్ తరహా రాయితీలు వర్తింపజేస్తారా? సమాధం చేప్పాలన్నారు.కేంద్ర-రాష్ట్ర సంయుక్త భాగస్వామ్యంతో ప్లాంట్‌ను నడిపేందుకు ముందుకు వస్తారా? కేంద్రం ముందుకు రాకపోతే రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ఈ పరిశ్రమను పునరుద్ధరించే ప్రణాళిక ఉందా? అన్న ప్రశ్నలకు ప్రభుత్వం బహిరంగంగా వివరణ ఇవ్వాలని డిమాడ్ చేశారు.సీఎం ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమయం కేటాయిస్తే సీసీఐ సాధన సమితితో కలిసి వినతిపత్రం సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. రాజకీయం చేయకుండా ఆదిలాబాద్ ప్రగతి కోసం ప్రభుత్వం వెంటనే కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేశారు.

# ఢిల్లీలో విద్యార్థుల పై లాఠీ-ఛార్జ్ అమానుషం-కవిత

## ప్రజాస్వామ్య భారతదేశానికే అవమానకరం

## విరిగిన లాఠీకి,చిందిన రక్తంకు ఓటు తో సమాధానం




సిటీ బ్యూరో:జులై 22:ప్రజాకలం ప్రతినిధి

నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థుల పై పోలీసుల లాఠీఛార్జ్ ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించదగినవని ఖండించారు. కేవలం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచుకోవడానికి విద్యార్థుల పై దాడులు చేశారాని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థినులను సైతం రోడ్లపై పరుగెత్తించి,రక్తం వచ్చేలా కొట్టడం ప్రజాస్వామ్య భారతదేశానికి అవమానకరమ న్నారు.ఈ ఘటనతో ప్రపంచ దేశాల ముందు సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ?దేశంలో అత్యంత కీలకమైన నీట్ పరీక్షను సరిగా నిర్వహించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత విమర్శించారు.సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకు నేందుకు విద్యార్థుల పై జులుం ప్రదర్శించడం అన్యాయమన్నారు. పేపర్ లీకేజీ కారణంగా దాదాపు 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందని, మానసిక వేదనతో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.వారి చావులకు ఎవరు సమాధానం చెబుతారని కవిత ప్రశ్నించారు. ఇక మరణించిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ?విద్యార్థులపై విరిగిన ప్రతి లాఠీకి, చిందిన ప్రతి రక్తం బొట్టుకు దేశ ప్రజలు కచ్చితంగా ఓటు రూపంలో బీజేపీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విద్యార్థులు లేకపోతే ఏ దేశమూ ముందుకు సాగలేదని,అటువంటి యువత పై దాష్టీకానికి పాల్పడటం సరికాదన్నారు.విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా హంగర్ స్ట్రైక్ చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి పై సమాచారాన్ని ప్రభుత్వం

వెంటనే బహిర్గతం చేయాలని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీకి కారణమైన బాధ్యులను తక్షణమే గుర్తించి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



# మాధాపూర్ ఐటీ కారిడార్‌లో చెరువుల అభివృద్ధి

## ఆగష్టు చివరి నాటికీ అందుబాటులోకి

## పనులను పర్యవేక్షించిన హైడ్రా కమిషినర్ రంగనాథ్

సిటీ బ్యూరో:జులై 22: ప్రజాకలం ప్రతినిధి

ఆగష్టు మూడో వారానికి మాధాపూర్ ఐటీ కారిడార్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువుల అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నేరుగా చెరువులోకి చేరేలా ఇన్‌లెట్లను తక్షణమే అభివృద్ధి చేయాలన్నారు. బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, ఈ రెండు చెరువుల పునరుద్ధరణ పనులను పరిశీలించారు. చెరువుల చుట్టూ పాత్‌వేల నిర్మాణం, ప్రధాన గేట్ల ఏర్పాటు,



కట్టల బలోపేతం పనులను ప్రత్యక్షంగా చూసి అధికారుల కు పలు సూచనలు చేశారు. గతంలో ఆక్రమణలకు గురై కేవలం 16.4 ఎకరాలకు పరిమితమైన సున్నం చెరువును, ఆక్రమణలను తొలగించి 30.5 ఎకరాలకు హైడ్రా విస్తరించిన విషయం తెలిసిందే. అలాగే 16.2 ఎకరాలకు కుంచించుకు పోయిన తమ్మిడి కుంటను సైతం 29.3 ఎకరాలకు విస్తరించి సమగ్ర అభివృద్ధి పనులను చేపట్టారు.వరద కట్టడి,భూగర్భ జలాల పెంపుతో పాటు చెరువు వల్ల చేకూరే ప్రయోజనాలన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా తెలిసొచ్చేలా వీటిని తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ తెలిపారు.చెరువుల పరిసరాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పార్కులు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. వర్షపు నీరు సులభంగా వచ్చేలా ఇన్‌లెట్లు, నీరు నిండిన తర్వాత సురక్షితంగా బయటకు వెళ్లేలా ఔట్‌లెట్లను సిద్ధం చేయాలన్నారు. చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా ఎస్టీపీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో హైడ్రా అసెట్ ప్రొటెక్షన్ విభాగం అడిషనల్ కమిషనర్ డి. ఆనంద్‌కుమార్, ఏసీపీ తిరుమల్, విమోస్ టెక్నోక్రాట్స్ యజమాని యూనస్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ

## పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

## నార్సింగి సర్కిల్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి

రాజేంద్రనగర్, జులై 22,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, ఖానాపూర్ (కోకాపేట డివిజన్--నార్సింగి) గ్రామానికి చెందిన పెద్దపులి కిషన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నార్సింగి సర్కిల్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనారిటీ ఇన్‌చార్జి షేక్ ముక్తార్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మల్లేష్, మహిపాల్, చిరంజీవి, మహేష్, దేవదాస్, రవీందర్, శంకర్, అవిదాస్, యాదయ్య, ప్రతాప్, నవీన్, ఆరిఫ్, ప్రదీప్, ప్రసాద్, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.

